మన నేషనలిస్ట్ వాయిస్
తెలుగు దిన పత్రిక
RNI : TGTEL/25/A4284
www.mananationalistvoice.com epaper.mananationalistvoice.com

రిపోర్టర్లు కావలెను
మన నేషనలిస్ట్ వాయిస్ తెలుగు దిన పత్రిక
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచనాలు సృష్టిస్తున్న నేషనలిస్ట్ వాయిస్ మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పింస్తోంది. రిపోర్టర్లు కావాలి.
ఇంకెందుకు ఆలస్యం...
9666023180.8096660656 నంబర్లకు

ప్రచురణ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 174 | 22 శుక్రవారం, మే 2026 | పేజీలు :12 | వెల: రూ. 3/-
హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి, ఆదిలాబాద్, మెదక్, నల్గొండ, మహబూబ్ నగర్, ఖమ్మం, విజయవాడ, గుంటూరు, అమరావతి, క్రిష్ణ, గోదావరి, కర్నూలు, చిత్తూరు, కడప, ప్రకాశం, శ్రీకాకుళం



# కార్మికులకు ప్రభుత్వం శుభవార్త

- కనీస వేతనాలు అమలుకు నిర్ణయం
- కేబినేట్ సబ్‌కమిటీ నిర్ణయాలకు ఆమోదం
- లబ్ధిపొందనున్న 1.11 కోట్ల మంది కార్మికులు
- బండి తనయుడు భగీరథను పోలీసులే అరెస్ట్ చేశారు
- కెటిఆర్ ఇంకా ప్రభుత్వంలోనే ఉన్నాడన్న భ్రమలో ఉన్నారు
- మీడియా సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి

02



## విదేశీ పర్యటన ముగించుకున్న ఢిల్లీకి ప్రధాని మోడీ

విదేశీ ప్రతినిధులకు విలువైన కానుకలు అందచేత

02

# కొనుగోలుకేంద్రాల్లో మరణ మృదంగం

రైతులు పిట్టల్లా రాలుతున్నా ధాన్యం కొనరా
ఇప్పటికైనా మొద్దు నిద్ర వీడండి సిఎం గారు
23న జరిగే కేబినేట్ భేటీలో అయినా చర్చించండి
సిఎం రేవంత్‌కు కెటిఆర్ బహిరంగ లేఖ



## ఎబోలా వైరస్ విజృంభణ

ఇండియా-ఆఫ్రికా సమిట్ వాయిదా
ఎయిర్‌పోర్ట్‌లో అడ్వయిజరీ జారీ

02

## హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా గోవధ

గోవధ నిషేధ చట్టాలు ఉల్లంఘనలు కోకొల్లలు
బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు



**హైదరాబాద్, మే21 నేషనలిస్ట్ వాయిస్**


తెలంగాణలో గోవధ నిషేధ చట్టాలు ఉల్లంఘనకు గురవు తున్నాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా, ముఖ్యంగా హైదరాబాద్‌లో గోవుల అక్రమ రవాణా, వధ జరుగుతోందని అన్నారు. చట్టాలు ఉన్నప్పటికీ కొందరు కావాలనే వాటిని ఉల్లంఘిస్తున్నారని ఆయన మండిపడ్డారు. హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా గోవధ జరుగుతోందని రాంచందర్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. గోమాత రక్షణ కోసం శాంతియుతంగా పనిచేస్తున్న గోరక్షకులు, బీజేపీ కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేస్తున్నారని రాంచందర్ రావు ఆరోపించారు. గోరక్షకులపై నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని, అరెస్టు చేసిన కార్యకర్తలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తమ కార్యకర్తలపై విధించిన బైండోవర్ చర్యలను వెంటనే రద్దు చేయాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో గోవుల అక్రమ రవాణాను అడ్డుకునేందుకు ప్రత్యేక తనిఖీ కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా రాంచందర్ రావు సూచించారు.

## మణుగూరు-రామగుండం రైల్వే లైన్ కు ఆమోదం?

రూ. 5,818.45 కోట్ల భారీ అంచనా వ్యయంతో నిర్మాణం
మారుమూల గిరిజన పల్లెలకు పట్టనున్న మహర్దశ
రైల్వే ప్రాజెక్టులపై అశ్విని వైష్ణవ్‌తో కిషన్ రెడ్డి చర్చ



02






# ఘనంగా సరస్వతీ పుష్కరాలు ప్రారంభం

02

- కంచి పీఠాధిపతి విజయేంద్రసరస్వతి రాక
- పుణ్యస్నానాలు ఆచరించిన మంత్రులు సురేఖ, శ్రీధర్ బాబు



02

## 19 తీర్మానాలకు పోలిట్ బ్యూరో ఆమోదం

- హైబ్రిడ్ విధానంలో టిడిపి మహానాడు
- టిడిపి అధినేత చంద్రబాబు వెల్లడి

## భద్రతా మండలిలో మరోమారు పాక్ దుర్నీతి

గట్టిగా తిప్పికొట్టిన భారత్ ప్రతినిధి
నరమేథం చేసే పాక్‌కు మాట్లాడే హక్కులేదని విమర్శలు

**న్యూఢిల్లీ,మే21 నేషనలిస్ట్ వాయిస్**

అంతర్జాతీయ వేదికపై పాకిస్థాన్‌కు మళ్లీ భంగపాటు తప్పలేదు. ఐక్యరాజ్య సమితి భద్రతామండలిలో భారత్‌పై నిందలు మోపేందుకు పాక్ ప్రయత్నించింది. అయితే, భారత్ వీటిని గట్టిగా తిప్పికొట్టింది. అంతర్గత విషయాల్లో జోక్యం చేసుకోవడంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడింది.

## విజయ్ కేబినేట్‌లో కొత్తగా 23మందికి చోటు

ఇద్దరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు మంత్రి యోగం

**చెన్నై,మే21 నేషనలిస్ట్ వాయిస్**



తమిళనాడు ముఖ్యమంత్రి, టీవీకే పార్టీ అధినేత విజయ్ తన కేబినెట్‌ను విస్తరించారు. కొత్తగా 23 మంది ఎమ్మెల్యేలు నేడు మంత్రు లుగా ప్రమాణస్వీకారం చేశారు. 21 మంది టీవీకే ఎమ్మెల్యేలతో పాటు మిత్రపక్షం కాంగ్రెస్‌కు చెందిన ఇద్దరు ఎమ్మెల్యేలకు మంత్రివర్గంలో చోటుదక్కింది.జాతీయ మీడియా కథనాల ప్రకారం, తనకు మద్దతిచ్చిన కాంగ్రెస్‌తో పాటు ఐయూ ఎమ్ఎల్, వీసీకే పార్టీలకు కూడా సీఎం విజయ్ కేబినెట్ బెర్తు ఆఫర్ చేశారు. అయితే, మరికొంతకాలం తరువాత ఐయూఎమ్ఎల్, వీసీకేలు కేబినెట్‌లో చేరే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.

## ఫలితాలు తక్కువగా వచ్చిన ప్రిన్సిపాల్ లకు హెచ్చరిక

- ఎంజేపి బ్రాండింగ్ క్రియేట్ చేయాలి
- విద్యార్థులకు సమగ్ర విద్యాబోధన జరగాలి
- 8 వ తరగతి నుండే నీట్, ఎంసెట్ తర్ఫీదు
- 100 శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలలకు అభినందనలు
- పూలే గురుకుల పాఠశాలల ఫలితాలపై సమీక్షలో మంత్రి పొన్నం



02

## ఇరాన్‌తో తలగొక్కున్న అమెరికా

భారీగా పెరిగిన సైనిక వ్యయం
సుమారు రూ.2.4 లక్షల కోట్లు చేరినట్లు అంచనా

**వాషింగ్టన్,మే21 నేషనలిస్ట్ వాయిస్**

ఇరాన్ పై యుద్ధంతో అమెరికాకు భారీ నష్టం వాటిల్లిందని యుఎస్ కాంగ్రెస్ రీసెర్చ్ సర్వీస్ (సిఆర్ఎస్ ) ఒక నివేదికలో తెలిపింది.ఈ నష్టాల కారణంగా పెంటగాన్ అంచనా వేసిన సైనిక కార్యాచరణ వ్యయం భారీగా పెరిగి 29 బిలియన్ డాలర్లకు అంటే సుమారు రూ. 2.4 లక్షల కోట్లు చేరినట్లు తెలిపారు. ఫిబ్రవరి 28న అమెరికా, ఇజ్రాయిల్ సంయుక్తంగా ఇరాన్ పై దాడులకు దిగిన సంగతి తెలిసిందే. ఈ యుద్ధంలో అమెరికాకు చెందిన సుమారు 42 అత్యాధునిక యుద్ధ విమానాలు, ఎంక్యూ-9 రీపర్ డ్రోన్లు పూర్తిగా ధ్వంసమవ్వడమో లేదా తీవ్రంగా దెబ్బతినడమో జరిగిందని ఈ నివేదిక పేర్కొంది.

# ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు

**అతిపిన్న వయసులో ప్రధాని బాధ్యతలు చేపట్టిన రాజీవ్**

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు**

**మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్**

**నేషనలిస్ట్ వాయిస్:కోరుట్ల, మే 21:**

కోరుట్ల పట్టణ జువ్వాడి కృష్ణారావు సగృహం జువ్వాడి భవన్లో రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్, కోరుట్ల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పన్నాల అంజిరెడ్డితో కలిసి రాజీవ్ చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ 40 ఏళ్ళలో ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన రాజీవ్ ప్రపంచంలోనే అతి పిన్నవయస్కులైన ప్రభుత్వాధినేతల్లోను ఒకరని ఆయన తల్లి ఇందిరాగాంధీ 1966లో మొదటిసారి ప్రధాన మంత్రి అయినప్పుడు ఆమె రాజీవ్ గాంధీ కంటె 8 ఏళ్ళు (48) పెద్ద ప్రఖ్యాతివహించిన ఆయన తాత పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ స్వేచ్ఛా భారతానికి తొలి ప్రధానిగా బాధ్యతలు చేపట్టేనాటికి 58 సంవత్సరాలు దేశంలో తరం మార్పుకు సంకేతంగా రాజీవ్ గాంధీ దేశ చరిత్రలోనే పెద్ద మెజార్టీ సాధించారన్నారు. హత్యకు గురైన తన తల్లి అంత్యక్రియలు పూర్తికాగానే ఆయన లోక్‌సభ ఎన్నికలకు ఆదేశించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అంతకుముందు 7 సార్లు జరిగిన ఎన్నికలల్లో అత్యధిక ఓట్లను సాధించింది 508 లోక్‌సభ సీట్లలో రికార్డు స్థాయి 401సీట్లు గెలుచుకొని 7 కోట్ల మంది భారతీయులకు నాయకునిగా ఎదిగారన్నారు. ఎటువంటి పరిస్థితి అయినా చెప్పుకోదగిందేనని ఆసక్తి కరమైన విషయం ఏమిటంటే రాజీవ్ పూర్తిగా రాజకీయ కుటుంబానికి చెందినవారు అయినప్పటికీ ఆలస్యంగా అయిష్టంగా రాజకీయాల్లో ప్రవేశించి పెద్ద మెజార్టీ సాధించడం గర్వకారణమని స్వాతంత్ర ఉద్యమంలోను ఆ తరువాత 4 తరాల పాటు భారతదేశానికి సేవలు అందించిన రాజకీయ కుటుంబానికి చెందిన రాజీవ్‌గాంధీ అనివార్య పరిస్థితుల్లోనే రాజకీయ ప్రవేశం చేశారని గుర్తు చేశారు. రాజీవ్‌గాంధీ 1944 ఆగస్టు 20 బోంబేలో జన్మించారు భారతదేశం స్వాతంత్ర్యం సాధించేనాటికి ఆయన తాత ప్రధానమంత్రి అయ్యేనాటికి రాజీవ్ వయసు కేవలం 3 సంవత్సరాలు ఆయన తల్లిదండ్రులు లక్నో నుంచి ఢిల్లీకి మకాం మార్చారు తండ్రి ఫిరోజ్ గాంధీ పార్లమెంటు సభ్యుడు అయ్యారన్నారు. నిర్భయంగా కష్టపడి పని చేసే పార్లమెంటేరియన్‌గా పేరు తెచ్చుకున్నారు రాజీవ్‌గాంధీ తన బాల్యాన్ని తాతగారితో కలసి తీన్‌మూర్తి హౌస్‌లో గడిపారు అక్కడ ఇందిరా గాంధీ ప్రధానమంత్రి సహాయకురాలిగా పని చేశారు. డెహ్రాడూన్‌లోని వెల్హామ్ ప్రెప్ స్కూల్‌కు కొద్దికాలంపాటు వెళ్ళిన రాజీవ్‌గాంధీ తరువాత రెసిడెన్షియల్ డూన్ స్కూల్‌కు మారారు అక్కడ ఆయన అనేక మందితో ప్రగాఢ మైత్రిని పెంపొందించుకున్నారు. చిన్నతమ్ముడు సంజయ్‌గాంధీ కూడా ఆయనతో కలిశారు. స్కూల్ చదువు పూర్తయిన తరువాత రాజీవ్‌గాంధీ కేంబ్రిడ్జి ట్రినిటీ కళాశాలలో చేరారు అయితే త్వరలోనే లండన్‌లోని ఇంపీరియల్ కాలేజ్‌కి మారారు అక్కడ మెకానికల్ ఇంజినీరింగ్ కోర్సు చేశారు రాజకీయాలను జీవిత వ్యాపకంగా మలచుకోవాలని ఎప్పుడూ అనుకోలేదు ఆసక్తి చూపలేదు సైన్సు ఇంజినీరింగ్ కు సంబంధించిన అనేక ఉద్గ్రంధాలు బీరువాల నిండా ఉండేవని రాజీవ్ సహ విద్యార్థులు చెబుతారు ఫిలాసఫీ రాజకీయాలు లేదా చరిత్ర గురించి ఆయన పట్టించుకునేవారు కాదని అయితే సంగీతాన్ని ఇష్టపడేవారు వెస్ట్రన్ హిందూస్థానీ శాస్త్రీయ సంగీతంతోపాటు ఆధునిక సంగీతాన్ని ఇష్టపడేవారు రాజీవ్ ఆసక్తి కనబరిచే ఇతర అంశాల్లో ఫొటోగ్రఫీ అమెచ్యూర్ రేడియో ముఖ్యమైనవన్నారు. రాజీవ్‌కు అత్యంత ఇష్టమైనవి గాల్లో ప్రయాణించడం ఇంగ్లండ్ నుంచి తిరిగివచ్చిన వెంటనే ఢిల్లీ ఫ్లైయింగ్ క్లబ్ ఎంట్రన్స్ పరీక్ష పాసై కమర్షియల్ పైలెట్ లైసెన్సు తీసుకోవడానికి వెళ్ళారు. అనతికాలంలోనే దేశీ విమాన సంస్థ ఇండియన్ ఎయిర్‌లైన్స్ లో పైలెట్ జీవితం ప్రారంభించి కేంబ్రిడ్జ్ లో ఉన్న



సమయంలో ఇంగ్లీష్ చదివే ఇటాలియన్ మహిళ సోనియా మైనోతో ఆయనకు పరిచయమయింది 1968లో ఢిల్లీలో ఇద్దరూ పెళ్ళి చేసుకున్నారు. ఇద్దరు పిల్లలు రాహుల్ ప్రియాంకతో కలసి ఢిల్లీలో ఇందిరాగాంధీ నివాసం ఉన్నారన్నారు. చుట్టూ రాజకీయ కోలాహలం ఉన్నప్పటికీ వారిది మాత్రం పూర్తిగా వ్యక్తిగత జీవితం 1980లో సోదరుడు సంజయ్ గాంధీ విమాన ప్రమాదంలో మరణించడంతో పరిస్థితి మారింది అంతర్గతంగా బహిర్గతంగా అనేక సవాళ్ళు చుట్టుముట్టిన పరిస్థితుల్లో తల్లికి చేయూతను ఇవ్వడానికి రాజకీయాల్లో చేరవలసిందిగా రాజీవ్ గాంధీపై వత్తిడి పెరిగింది. మొదట్లో వీటిని ప్రతిఘటించినప్పటికీ తరువాత తల వొగ్గక తప్పలేదు తమ్ముని మృతి కారణంగా ఉత్తరప్రదేశ్‌లోని అమేథీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో రాజీవ్‌గాంధీ గెలుపొందారు. 1982 నవంబర్‌లో భారత్ ఆసియా క్రీడలకు ఆతిథ్యం ఇచ్చినపుడు అంతకు చాలా సంవత్సరాల ముందు జరిగిన ఒప్పందానికి కట్టుబడి స్టేడియంలు ఇతర మౌలిక సదుపాయాలు కల్పించే కార్యక్రమాన్ని రాజీవ్‌గాంధీ విజయవంతంగా పూర్తి చేశారు వీటి పని సకాలంలో పూర్తయ్యేలా చూసే బాధ్యతను రాజీవ్‌గాంధీకి అప్పగించారు. ఈ లక్ష్యాన్ని విజయవంతంగా పూర్తి చేయడం ద్వారా రాజీవ్‌గాంధీ తన సామర్థ్యాన్ని సమన్వయ స్ఫూర్తిని చాటుకున్నారు. అదే సమయంలో కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా పార్టీని సంస్థా గతంగా బలోపేతం చేసే ప్రక్రియను భుజస్కందాలపై వేసుకున్నారు. ఆ తరువాత కాలంలో అనేక పరీక్షా సమయాల్లో రాజీవ్‌గాంధీ శక్తి సామర్థ్యాలు ప్రజ్ఞాపాటవాలు బయటపడుతూ వచ్చాయి 1984 అక్టోబర్ 31న తల్లి ఇందిరాగాంధీ దారుణ హత్యకు గురైన సమయంలో ప్రధానమంత్రి కాంగ్రెస్ అధ్యక్షులుగా నిర్వర్తించాల్సి వచ్చింది వ్యక్తిగత దుఃఖాన్ని విచారాన్ని అణచుకొని జాతీయ బాధ్యతను ఎంతో హుందాగా ఓర్పుగా తన భుజాలకు ఎత్తుకున్నారు నెల పాటు నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో రాజీవ్‌గాంధీ దేశంలోని ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి అలుపు అలసట లేకుండా ప్రయాణించారు. అనేక చోట్ల 250 సభల్లో మాట్లాడారు కోట్లాది మంది ప్రజలతో ముఖాముఖి జరిపారు. ఆధునిక భావాలు నిర్ణయాత్మక శక్తి కలిగిన రాజీవ్‌గాంధీ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞాన ప్రపంచంలో సుస్థిర స్థానం సంపాదించుకున్నారు. తన ప్రధాన ఆశయాలలో భారత ఐక్యతను పరిరక్షిస్తూనే దేశాన్ని 21వ శతాబ్దంలోకి తీసుకువెళ్ళడం ముఖ్యమై నదని, రాజీవ్ పదేపదే చెబుతూండేవాన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, కౌన్సిలర్ లక్ష్మణ్, నాయకులు సంఘ లింగం రెడ్డి, విజయ్, నజ్జు, నవీన్ రెడ్డి,రాకేష్ రెడ్డి,లక్ష్మణ్, సదానంద చారి, కాంగ్రెస్ పార్టీ నాయకులు. కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లో మరణమృదంగం

మొదటిపేజీ తరువాయి

ధాన్యం తగలబెట్టుకుంటున్నా తండ్లాట తీర్చరా అని ప్రశ్నించారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు.కొనుగోలు కేంద్రాల్లో ఈ మరణ మృదంగ మేంటని సీఎం రేవంత్ రెడ్డిని కేటీఆర్ ప్రశ్నించారు. రాష్ట్రంలో రోడ్డెక్కని రైతు లేడు.. రాస్తారోకో జరగని రహదారి లేదని అన్నారు. ఇవాళ బూతులు తిడుతున్న రైతులే.. రేపు వాతలు పెడతారని హెచ్చరించారు. కాంటా పెట్టని కాంగ్రెస్ సర్కారుకు రైతు చేతిలోనే కౌంట్ డౌన్ మొదలైందని అన్నారు. రైతుకు రక్షణగా కేసీఆర్ అమలుచేసిన ఒక్కో పథకానికి గత రెండేన్నరేళ్లుగా పాతరేసిన మీరు మీ చేతకానితనంతో అన్నదాత వెన్నువిరిచారు.ఇవాళ మీ అరాచక పాలన ఆనవాళ్లు పరాకాష్టకు చేరాయి. అష్టకష్టాలు పడి పండించిన పంటను కొనే దిక్కులేక రెండునెలలుగా రైతులు కొనుగోలు కేంద్రాల్లో ఆర్థనాదాలు చేస్తున్నారు. చేతకాని మీ సర్కారు నిర్వాకం వల్ల తెలంగాణ వ్యాప్తంగా ఏ మూలన చూసినా ఈరోజు రైతులు నిత్యం ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలతో హోరెత్తిస్తున్నారు. పంట అమ్ముకుందామనే ఆశతో వచ్చిన రైతులు రోజుల తరబడి పడిగాపులు పడలేక కొనుగోలు కేంద్రాల్లోనే గుండెపగిలి కుప్పకూలుతున్నా మీ సర్కారుకు చీమకుట్టినట్టు కూడా లేదు. 70 సార్లు ఢిల్లీకి చక్కర్లు కొట్టడంలో మీకున్న శ్రద్ధలో ఒక్క శాతం రైతులపై పెట్టి ఉంటే ఈ దుస్థితి వచ్చేది కాదన్నారు.

మొదటిపేజీ తరువాయి

## దేశం కోసం ప్రాణాలర్పించిన మహానేత

**హైదరాబాద్,మే21 నేషనలిస్ట్ వాయిస్**

దేశం కోసం ప్రాణాలర్పించిన మహా నాయకుడు రాజీవ్‌గాంధీ అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా సచివాలయం వద్ద ఉన్న ఆయన విగ్రహానికి సీఎంతో పాటు కాంగ్రెస్ నేతలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. సాంకేతిక విప్లవాన్ని దేశానికి అందించిన గొప్ప దార్శనికుడు అని కొనియాడారు. 'కంప్యూటర్, ఐటీ, టెలికామ్‌లను దేశానికి తీసుకువచ్చింది ఆయనే. స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు తెచ్చారు. రాహుల్‌గాంధీ కుటుంబం దేశం కోసం ఎన్నో త్యాగాలు చేసింది. నేషనలిస్ట్ వాయిస్ సోనియాగాంధీ కుటుంబానికి ఎంతో రుణపడి ఉంది. సోనియా సాహసోపేత నిర్ణయంతోనే తెలంగాణ సాకారమైంది. మహిళా రిజర్వేషన్ల అమలు బిల్లులో మోదీ సర్కార్ కుయుక్తులు పన్నింది. మహిళా రిజర్వేషన్ల బిల్లుకు డీలిమిటేషన్‌తో లింక్ పెట్టారు. ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి.. మహిళా బిల్లును ఎన్డీఏ ప్రభుత్వం మళ్లీ పార్లమెంట్‌లో పెట్టాలని సీఎం డిమాండ్ చేశారు. దేశంలో సాంకేతికతను తీసుకొచ్చిన గొప్ప దార్శనీకుడు రాజీవ్ గాంధీ అని అన్నారు. దేశంలో మహిళా రిజర్వేషన్లు తీసుకొచ్చారని తెలిపారు. సరళీకృత విధానాలతో దేశాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లిన గొప్ప దార్శనీకుడు రాజీవ్ అని చెప్పు కొచ్చారు. తలు దానం నాగేందర్, అంజన్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

## మణుగూరు-రామగుండం రైల్వే లైన్ కు ఆమోదం?

**న్యూఢిల్లీ,మే21 నేషనలిస్ట్ వాయిస్**

తెలంగాణ రాష్ట్రంలో రవాణా రంగాన్ని సరికొత్త ఎత్తుకు తీసుకెళ్లేలా కేంద్ర ప్రభుత్వం మరో శుభవార్త చెప్పింది. రాష్ట్రంలో ఎప్పటి నుంచో పెండింగ్‌లో ఉన్న కీలకమైన మణుగూరు-రామగుండం కొత్త రైల్వే లైన్ ప్రాజెక్టుకు ప్రధాని నరేంద్ర మోదీ సర్కార్ అధికారికంగా ఆమోదముద్ర వేసింది. దాదాపు రూ. 5,818.45 కోట్ల భారీ అంచనా వ్యయంతో నిర్మించతలపెట్టిన ఈ ప్రాజెక్టును పబ్లిక్, ప్రైవేట్ భాగస్వామ్యం పద్ధతిలో చేపట్టనున్నారు. ఈ కొత్త లైన్ అందుబాటులోకి వస్తే తెలంగాణలోని మారుమూల గిరిజన ప్రాంతాలకు రైల్వే సౌకర్యం దక్కడంతో పాటు, ప్రముఖ పుణ్యక్షేత్రాలకు వెళ్లే భక్తులకు పెద్ద ఉపశమనం లభించనుంది. మొత్తం 207.8 కిలోమీటర్ల పొడవున నిర్మించనున్న ఈ సరికొత్త రైల్వే లైన్ మంథని, భూపాలపల్లి, తాడ్వాయి, గోపాలరావుపేటలతో పాటు ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతర జరిగే మేడారం మీదుగా వెళ్లనుంది. ప్రస్తుతం మణుగూరు నుండి రామగుండం వెళ్లాలంటే భద్రాచలం రోడ్ (కొత్తగూడెం), కాజీపేట మీదుగా చుట్టూ తిరిగి వెళ్లాల్సి వస్తోంది. కానీ, ఈ కొత్త లైన్ పూర్తయితే మణుగూరు-రామగుండం మధ్య ఏకంగా 90 కిలోమీటర్ల దూరం తగ్గనుంది. దీనివల్ల ప్రయాణికులకు సమయం, డబ్బు భారీగా ఆదా అవుతాయి. మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరతో పాటు, భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానానికి వెళ్లే భక్తులకు కనెక్టివిటీ మరింత సులభతరం కానుంది. ఈ ప్రాజెక్ట్ ముఖ్యంగా ములుగు, పెద్దపల్లి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లోని వెనుకబడిన మారుమూల గిరిజన ప్రాంతాలకు ఒక పెద్ద వరంగా మారబోతోంది. దశాబ్దాలుగా రైలు ముఖం చూడని ఎన్నో గ్రామాలకు ఈ లైన్ ద్వారా రైల్వే కనెక్టివిటీ లభిస్తుంది.

మొదటిపేజీ తరువాయి

## ఫలితాలు తక్కువగా వచ్చిన ప్రిన్సిపాల్ లకు హెచ్చరిక

**హైదరాబాద్,మే21 నేషనలిస్ట్ వాయిస్**

మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల విద్యాలయాల పనితీరు పై మంత్రి పొన్నం ప్రభాకర్ గారు గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్ ఫలితాలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలల ప్రిన్సిపాల్స్ ను అభినందించారు. ఫలితాలు తక్కువగా వచ్చిన గురుకుల విద్యాసంస్థలు కారణాలు సమీక్షించుకోవాలని ఆయన సూచించారు. వచ్చే విద్యాసంవత్సరం మంచి ఫలితాలు సాధించేలా పని చేయాలిని ఆయన అన్నారు. సమీక్షా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలు వచ్చే విద్యా సంవత్సరంలో రాష్ట్రంలోనే అగ్రగామిగా ఉండాలని ఆదిశగా అధ్యాపక బృందం పని చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు. విద్యార్థులకు చదువులతో పాటు ఆటలు , సాంస్కృతిక కార్యక్రమాలు, సైన్స్, ఏఐ, తదితర అంశాలపై ఉన్నత స్థానాలకు ఎదిగేలా ప్రోత్సహించాలని ఆదేశించారు. వంద శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలలను అభిందించడంతో పాటు ఉత్తీర్ణత శాతం తక్కువగా వచ్చిన పాఠశాలల ప్రిన్సిపాల్ లను మందిలించారు. వచ్చే విద్యా సంవత్సరంలో మంచి ఫలితాలు రాబట్టాలని సూచించారు.

మొదటిపేజీ తరువాయి

## కార్మికులకు ప్రభుత్వం శుభవార్త

**హైదరాబాద్,మే21 నేషనలిస్ట్ వాయిస్**

కార్మికులకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభవార్త చెప్పారు. కనీస వేతనాలను పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు రాష్ట్ర సచివాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి కీలక విషయాలను వెల్లడించారు. కార్మికుల కనీస వేతనాలపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని సీఎం రేవంత్ తెలిపారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో 1.11 కోట్ల మంది కార్మికులు నష్టపోయా రని.. అందుకే ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో కేబినెట్ సబ్ కమిటీని నియమించామని అన్నారు. సబ్ కమిటీ నివేదించిన అంశాలపై చర్చించి రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం తరఫున శుభాకాంక్షలు. కార్మికులను నాలుగు కేటగిరీలుగా చేశాం. అన్‌స్కిల్డ్, సెమీ స్కిల్డ్, స్కిల్డ్, హైలీ స్కిల్డ్‌గా విభజించాం. వర్క్ జోన్లను మూడు భాగాలుగా విభజించాం. జోన్-1లో మున్సిపల్ కార్పొరేషన్స్, జోన్-2లో మున్సిపాలిటీలు, జోన్-3లో గ్రామీణ ప్రాంతాలను తీసుకుని కనీసవేతనం నిర్ణయించాం అన్నారు. అన్‌స్కిల్డ్ కేటగిరీలో కనీస వేతనాన్ని రూ.12,750 నుంచి రూ.16 వేలకు పెంచాం. సెమీ స్కిల్డ్ కేటగిరీలో రూ.13,152 నుంచి రూ.17 వేలకు.. స్కిల్డ్ కేటగిరీలో రూ.13,772 నుంచి రూ.18,500కు పెంచాం. హైలీ స్కిల్డ్ కేటగిరీలో రూ.14,607 నుంచి రూ.20 వేలకు పెంచాం. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంతో 1.11 కోట్ల మంది కార్మికులకు మేలు జరుగుతుంది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం జూన్ 1, 2026 నుంచి అమలవుతుందని అన్నారు. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత మొదటిసారిగా కార్మికుల సంక్షేమం కోసం తీసుకున్న నిర్ణయం ఇది. గత ప్రభుత్వం తన బాధ్యతను వదిలేసింది. మా ప్రభుత్వం బాధ్యతతో వారి ప్రయోజనం కోసం నిర్ణయం తీసుకుంది. కార్మిక నాయకుడంటే వెంకటస్వామి గుర్తొస్తారు. ఆయన వారసుడిగా మంత్రి వివేక్ వెంకటస్వామి.. కార్మికుల సంక్షేమం కోసం మంచి నిర్ణయం తీసుకున్నారు. యువతకు నేను ఒకటే సూచన చేస్తున్నా. ఐటీ, అమెరికా అనే ఆలోచనను వీడండి. ఉద్యోగాలు రాని, ఉపాధి అవకాశాలు లేని చదువులు వ్యర్థం.

## భద్రతా మండలిలో మరోమారు పాక్ దుర్నీతి

మొదటిపేజీ తరువాయి

సాయుధ ఘర్షణల్లో పౌరులకు రక్షణ కల్పించే అంశంపై ఐరాసలో బహిరంగ చర్చ జరిగింది. ఈ సందర్భం గా పాక్ ప్రతినిధి జమ్మూకశ్మీర్ అంశాన్ని ప్రస్తావించారు. దీన్ని ఐరాసలోని భారత శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీష్ గట్టిగా తిప్పికొట్టారు. నరమేధ చర్యలకు పాల్పడే దేశం.. భారత అంతర్గత విషయాల గురించి ప్రస్తావించడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. ఈ ఏడాది ఆరంభంలో అఫ్గానిస్థాన్ పై పాక్ జరిపిన దాడుల గురించి హరీష్ ప్రస్తావించారు. పవిత్ర రంజాన్ మాసంలో కాబుల్‌లోని ఓ ఆస్పత్రిపై జరిగిన దాడిని ప్రపంచం ఇంకా మరిచిపోలేదన్నారు. ఈ అమానుషమైన హింసాకాండలో 269 మంది ప్రాణాలు కోల్పోగా.. మరో 122 మంది గాయపడినట్లు తెలిపారు. 'చీకట్లో అమాయక పౌరులను లక్ష్యంగా చేసుకుంటూ.. అంతర్జాతీయ చట్టాల గురించి మాట్లాడటం పాక్ కపటత్వానికి నిదర్శనం' అని విమర్శించారు.

మొదటిపేజీ తరువాయి

## ఘనంగా సరస్వతీ పుష్కరాలు ప్రారంభం

**కాళేశ్వరం,మే21 నేషనలిస్ట్ వాయిస్**

సరస్వతీ నది అంత్య పుష్కరాలు వైభవంగా ఆరంభమయ్యాయి. గురువారం ఉదయం కంచి కామకోటి పీఠాధిపతి జగద్గురు శ్రీశంకర విజయేంద్ర సరస్వతి స్వామి, మంత్రులు శ్రీధర్‌బాబు, కొండా సురేఖ పుష్కరాలను ప్రారంభించారు. వీరంతా తొలుత పుష్కరస్నానం ఆచరించి ప్రారంభంచారు. పుష్కరాలకు వచ్చే భక్తుల కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్దఎత్తున ఏర్పాట్లు చేసింది. ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపి తొలిసారి అంత్య పుష్కరాలు నిర్వహిస్తోంది. వేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకొని అసౌకర్యం కలగకుండా భారీ టెంట్లు, కూలర్లు సైతం ఏర్పాటు చేశారు. సరస్వతీ ఘాట్‌తోపాటు ప్రధాన ఘాట్ వద్ద స్నానాలు ఆచరించేవారు దుస్తులు మార్చుకొనేందుకు తాత్కాలిక గదులను 300కు పైగా ఏర్పాటు చేశారు. నదిలో లోతులోకి వెళ్లకుండా భద్రతా చర్యల్లో భాగంగా తాళ్లతో హద్దులు ఏర్పాటు చేశారు. జూన్ 1 వరకు ప్రతిరోజు సాయంత్రం హారతి ఉంటుంది. అంత్య పుష్కరాలకు భక్తులు పెద్దసంఖ్యలో వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. తెలుగు రాష్ట్రాలతో పాటు ఒడిశా, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి భక్తులు వస్తారని అధికారులు చెబుతున్నారు. ప్రాణహిత, గోదావరి నదుల్లో అంతర్వాహిణిగా సరస్వతి నది ప్రవహిస్తున్న ప్రాంతంగా కాళేశ్వరం ప్రసిద్ధి చెందింది. దేశంలో సరస్వతి నది ఉన్నది ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్, రెండోది కాళేశ్వరంలోనే. అక్కడ కుంభమేళా నిర్వహించటం ఆనవాయితీ. కాగా, తెలంగాణలో తొలిసారి అంత్య పుష్కరాలకు సైతం ప్రాధాన్యమిచ్చి ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయటం విశేషం. ఆది పుష్కరాల్లో నది స్నానం ఆచరించటం.. పితృతర్పణాలు ఇవ్వడం ఎలా ఫలితాలొస్తాయో.. అంత్య పుష్కర సమయంలోనూ ఆయా కార్యక్రమాలతో అవే ఫలితాలుంటాయని పండితులు చెబుతున్నారు.

మొదటిపేజీ తరువాయి

## 19 తీర్మానాలకు పొలిట్ బ్యూరో ఆమోదం

**అమరావతి,మే21 నేషనలిస్ట్ వాయిస్**

హైబ్రిడ్ విధానంలో నిర్వహించే మహానాడును విజయవంతం చేయాలని టీడీపీ అధినేత చంద్రబాబు పిలుపునిచ్చారు. టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన తెలుగుదేశం పొలిట్‌బ్యూరో సమావేశం ముగిసింది. మహానాడు నిర్వహణ ప్రధాన అజెండాగా సమావేశంలో చర్చ జరిగింది. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. కార్యకర్తే అధినేత అనేది మహానాడులో వినిపించాలన్నారు. మహిళలకు తెలుగుదేశం ఇస్తున్న ప్రాధాన్యం మహానాడు వేదికగా అందరికీ అర్థమయ్యేలా చాటాలని సూచించారు. సంప్రదాయ ఓటును జాగ్రత్తగా కాపాడుకోవాలన్నారు. జనాభాలో 50 శాతం ఉన్న బీసీలు పార్టీ ఆవిర్భావం నుంచీ వెన్నుదన్నుగా ఉన్నారని చెప్పారు. బీసీల అభివృద్ధికి పార్టీ కట్టుబడి ఉందనే సందేశం స్పష్టంగా వెళ్లాలని నేతలకు తెలిపారు. రోజూ ఉదయం 9 గంటల నుంచే 2 రోజుల మహానాడు ప్రారంభిద్దామన్నారు. మండల స్థాయిలో నిర్వహిద్దామనే ప్రతిపాదనపైనా చర్చ జరగాలన్నారు. క్లస్టర్ స్థాయిలోనే నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. మహానాడులో ప్రవేశపెట్టే 19 తీర్మానాలకు పొలిట్ బ్యూరో ఆమోదం తెలిపింది. సమయపాలన పాటించాలని.. ప్రతి వక్తా తమకు కేటయించిన అంశంలో నిష్ణాతుడై సమయపాలన పాటిస్తూ విషయం సూటిగా చెప్పాలని ఆదేశించారు. మహానాడులో ప్రవేశపెట్టే తీర్మానాలపై సీఎం చంద్రబాబు పలు సూచనలు చేశారు.

## విజయ్ కేబినేట్‌లో కొత్తగా 23మందికి చోటు

సీపీఐ, సీపీఎంలను కూడా సీఎం విజయ్ మంత్రివర్గంలోకి ఆహ్వానించినట్టు మంత్రి ఆధవ్ అర్జున తెలిపారు. వీసీకే చీఫ్ తోల్ తిరుమావళన్ మంత్రివర్గంలో చేరాలని తాము ఆశిస్తున్నట్టు కూడా పేర్కొన్నారు. మే 10న జరిగిన ప్రమాణస్వీకారంలో విజయ్‌తో పాటు 9 మంది మంత్రులుగా ప్రమాణస్వీకారం చేసిన విషయం తెలిసిందే. ఇక తమిళనాడు కేబినెట్‌లో గరిష్ఠంగా 35 మంది మంత్రులకు అవకాశం ఉంది. తాజాగా 23 ఎమ్మెల్యేలు మంత్రులుగా చేరడంతో మంత్రి వర్గం సంఖ్య 32కు చేరింది. దీంతో, మరో ముగ్గురు ఎమ్మెల్యేలకు మంత్రివర్గంలో చోటుదక్కే ఛాన్స్ ఉంది.

మొదటిపేజీ తరువాయి

## విదేశీ పర్యటన ముగించుకున్న ఢిల్లీకి ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,మే21 నేషనలిస్ట్ వాయిస్**

ప్రధాని నరేంద్ర మోదీ ఐదు దేశాల పర్యటనను ముగించుకుని గురువారం భారత్‌కు చేరుకున్నారు. ఈ పర్యటనల నేపథ్యంలో మోదీ ఆయా దేశాల నేతలకు భారత సంస్కృతి ఉట్టిపడేలా పలు కానుకలు అందజేశారు. ఇటలీ అధ్యక్షుడికి పండిట్ భీమ్‌సేన్ జోషి, ఎంఎస్ సుబ్బలక్ష్మి పాటల సీడీలు కలిగిన మార్బుల్ ఇన్‌లే వర్క్ బాక్స్‌ను బహుమతిగా ఇచ్చారు. ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీకి అస్సాంలో ఫేమస్ అయిన ముగా సిల్క్ శాలువాను బహుకరించారు. తెల్లని పాలరాయితో తయారుచేసిన ఈ బాక్స్‌పై లాపిస్ లాజులి, టర్కోయిస్, మాలకైట్, పగడం వంటి రాళ్లను అలంకరించారు. ఈ పె÷-టటె లోపల భారత శాస్త్రీయ సంగీతంలోని ప్రముఖులైన పండిట్ భీమ్‌సేన్ జోషి, ఎంఎస్ సుబ్బలక్ష్మి పాడిన పాటల సీడీలు ఉన్నాయి. ఇక, మెలోనీకి.. అస్సాంలో 'గో÷-డలెన్ సిల్క్'గా గుర్తింపుపొందిన ముగా సిల్క్ శాలువాను బహుమతిగా ఇచ్చారు. మణిపూర్‌కు చెందిన శిరుయ్ లిలీ సిల్క్ స్కార్ఫ్‌ను కూడా గిఫ్ట్‌గా ఇచ్చారు. నెదర్లాండ్స్ ప్రధాని రాబ్ జెట్టెన్‌కి చేపల ఆకృతితో ఉన్న మధుబని పెయింటింగ్‌ను బహుమతిగా ప్రధాని మోదీ అందజేశారు. ఈ మధుబని పెయింటింగ్ అత్యంత ప్రాచీనమైనది. ఈ పెయింటింగ్ భౌగోళిక గుర్తింపు పొందింది. జానపద కళను ప్రతిబింబించే ఈ పెయింటింగ్‌లు.. భారత్, నేపాల్‌లోని మిథిలా ప్రాంతంలో ఉంటాయి. పండగలు, వివాహాలు, ఆచార వ్యవహారాలు తదితర శుభకార్యాలకు సూచికగా ఈ పెయింటింగ్స్ వేస్తారు. ఈ మధుబని పెయింటింగ్స్‌కు సంబంధించిన మూలాలు భారతీయ పురాణాలు, జానపద కథల్లో ఉన్నాయి. పువ్వులు, పక్షులు, చెట్లు, చేపల వంటి ఆకృతుల ద్వారా దేవతలు, ప్రకృతితోపాటు రోజువారీ జీవిత దృశ్యాల ఈ పెయింటింగ్స్‌లో కనిపిస్తాయి. నెదర్లాండ్స్ ప్రధానికి ఈ కానుక ఇవ్వడం ద్వారా భారతీయ సంస్కృతి, ముఖ్యంగా మిథిలా కళారూపాన్ని పరిచయం చేసినట్లు అయిందనే చర్చ సాగుతోంది.

మొదటిపేజీ తరువాయి

## ఎబోలా వైరస్ విజృంభణ

**న్యూఢిల్లీ,మే21 నేషనలిస్ట్ వాయిస్**


ఆఫ్రికాలో ఎబోలా వైరస్ విజృంభిస్తోంది. ముఖ్యంగా కాంగో, ఉగాండా, దక్షిణ సూడాన్ వంటి దేశాల్లో పరిస్థితి తీవ్రంగా ఉంది. ఈ పరిణామాల నడుమ దిల్లీ వేదికగా ఈ నెల 28-31 తేదీల మధ్య జరగాల్సిన 'ఇండియా- ఆఫ్రికా ఫోరమ్ సమిట్' వాయిదా పడింది. భారత్, ఆఫ్రికన్ యూనియన్ కలిసి ఈమేరకు నిర్ణయం తీసుకున్నట్లు విదేశాంగశాఖ వెల్లడించింది. కొత్త తేదీలను పరస్పర సంప్రదింపుల ద్వారా ఖరారు చేస్తామని తెలిపింది. ఆఫ్రికాలోని కొన్ని ప్రాంతాల్లో ప్రజారోగ్యానికి సంబంధించి విపత్కర పరిస్థితులు నెలకొన్నాయి. ఈ సమస్య పరిష్కారానికి ఆఫ్రికా సీడీసీ, సంబంధిత సంస్థలకు మద్దతు ఇచ్చేందుకు భారత్ సిద్ధంగా ఉందని విదేశాంగశాఖ పేర్కొంది. మరోవైపు.. ఎబోలా వైరస్ వ్యవహారంలో దిల్లీ ఎయిర్‌పోర్టు అధికారులు కీలక అడ్వైజరీ జారీ చేసిన విషయం తెలిసిందే. కాంగో, ఉగాండా, దక్షిణ సూడాన్ నుంచి వచ్చే ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. జ్వరం, తలనొప్పి, నీరసం, కండరాల నొప్పులు తదితర సమస్యలు కనిపిస్తే వెంటనే ఎయిర్‌పోర్టు వైద్యసిబ్బందికి సమాచారం ఇవ్వాలని సూచించారు. ఎబోలా కారణంగా ఇప్పటివరకు 139 మంది మృతి చెందారు.

# నేనున్నా.. అధైర్యపడకు'.. ఊపిరితిత్తుల వ్యాధిగ్రస్తురాలు స్వాతికి ఏలూరు ఎంపీ భరోసా!

## - అనాథ యువతికి అండగా నిలిచిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్
## - వీడియో కాల్ ద్వారా పరామర్శించి ధైర్యం చెప్పిన ఎంపీ
## - సొంత ఖర్చులతో వైద్యం, పౌష్టిక ఆహారం, మూడు చక్రాల వాహనం పంపిణీ

**ఏలూరు, మే 21 (నేషనలిస్ట్ వాయిస్):**

తీవ్రమైన ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతూ, దిక్కుతోచని స్థితిలో ఉన్న ఒక అనాథ యువతికి ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పెద్ద దిక్కుగా నిలిచారు. "నువ్వు కోలుకునే వరకు నేనున్నా.. నీ చికిత్స పూర్తి బాధ్యత నాదే" అంటూ ఆమెకు కొండంత అండగా నిలిచి మానవత్వాన్ని చాటుకున్నారు. వివరాలు ప్రకారం నూజివీడు మండలం, పొలసానిపల్లి గ్రామానికి చెందిన 25 సంవత్సరాల స్వాతి అనే యువతి తల్లిదండ్రులు లేని అనాథ. తీవ్రమైన ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతున్న ఆమె, వైద్యం చేయించుకోవడానికి కూడా డబ్బుల్లేని దుస్థితిలో కొద్దిరోజుల క్రితం ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్‌ను ఆయన నివాసంలో కలిసింది. ఆమె దీనస్థితిని చూసి చలించిపోయిన ఎంపీ.. తక్షణ సహాయంగా రూ. 20,000 నగదును అందజేయడమే కాకుండా, ఆమెకు మెరుగైన వైద్యం అందించాలని తన కార్యాలయ సిబ్బందిని ఆదేశించారు. సాయం చేసి చేతులు దులుపుకోకుండా, మరుసటి రోజే స్వాతిని ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించి ప్రత్యేక వైద్యం అందేలా చూశారు. ఎంపీ కార్యాలయ సిబ్బంది ద్వారా ప్రతిరోజూ ఆమెకు ఆసుపత్రి లోనే ప్రత్యేక పౌష్టిక ఆహారాన్ని అందిస్తున్నారు. యువతి ఇబ్బందిని గుర్తించి, కేవలం మూడు రోజుల్లోనే ఆమెకు మూడు చక్రాల వాహనాన్ని సమకూర్చారు. యువతి యోగక్షేమాలను నిరంతరం పర్యవేక్షించాలని, ఏ అవసరమొచ్చినా తన దృష్టికి తీసుకురావాలని ఎంపీ తన సిబ్బందిని ఆదేశించారు. గురువారం మధ్యాహ్నం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న స్వాతికి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ నేరుగా వీడియో కాల్ చేసి



మాట్లాడారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుంటూ.. వ్యాధి పూర్తిగా నయమయ్యే వరకు వైద్యం చేయించుకోవాలని, చివరి వరకూ తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఎంపీ చొరవతో వైద్యుల సంరక్షణతో స్వాతి ఆరోగ్యం ప్రస్తుతం మెరుగుపడింది. గతంలో తీవ్ర ఆయాసంతో మాట్లాడటానికి కూడా ఇబ్బంది పడిన ఆమె, ఇప్పుడు ఊపిరితిత్తులలో నెమ్ము తగ్గడంతో కొద్దిగా కోలుకుని మాట్లాడగలుగుతోంది. ఈ సందర్భంగా తనకు పునర్జన్మ ప్రసాదిస్తున్న ఎంపీ మహేష్ కుమార్‌కు ఆ యువతి వీడియో కాల్‌లోనే కన్నీటి పర్యంతమవుతూ కృతజ్ఞతలు తెలియజేసింది.

# వ్యవసాయ కళాశాల ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో వేసవి ఆరోగ్య శిబిరం






**బాపట్ల : మే 21 ( నేషనలిస్ట్ వాయిస్ )**

వేసవిలో అధిక ఉష్ణోగ్రతల కారణంగా శరీరంలో నీటి శాతం తగ్గి, అలసట, వడదెబ్బ, తలనొప్పి, వాంతులు, డీహైడ్రేషన్ వంటి ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంటుందని, ముఖ్యంగా చిన్న పిల్లలు, గర్భిణీలు, వృద్ధులు,శ్రామికులు మరింత జాగ్రత్తగా ఉండాలని పెదవడ్లపూడి గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ( పీ సీ హెచ్ ) వైద్యులు డాక్టర్.ఏ.సతీష్ కుమార్ అన్నారు.బాపట్ల వ్యవసాయ కళాశాల జాతీయ సేవా పథకం ( ఎన్ ఎస్ ఎస్ ) పెదవడ్లపూడి గ్రామంలో గురువారం నిర్వహించిన వేసవి ఆరోగ్య శిబిరంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఆయన గ్రామ ప్రజలకు ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, వేసవి కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. దాహం వేయనప్పటికీ ప్రజలు తప్పని సరిగా తగినంత నీరు త్రాగాలని, కొబ్బరి నీరు, మజ్జిగ, నిమ్మరసం,పండ్ల రసాలు వంటి ద్రవ పదార్ధాలు శరీరానికి చల్లదనాన్ని ఇస్తాయన్నారు. ఎవరైనా అధిక జ్వరం,తల తిరగడం, స్పృహ తప్పడం వంటి లక్షణాలతో బాధపడితే వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్ళాలన్నారు. పోషకాహారం తీసుకోవడం వంటి జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలన్నారు.ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్.ఎం.రమాదేవి గ్రామ ప్రజలకు ఓఆర్ఎస్ పై అవగాహన, తాగునీటి పరిశుభ్రతపై క్షుణ్ణంగా వివరించారు.నీటిని ఆదా చేయడం, చెట్లు నాటడం వంటి అలవాట్లు ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి దోహదపడతాయన్నారు. వేసవి కాలంలో ప్రజలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని,గ్రామం లో ప్రజల కోసం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని,ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న సమయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బాపట్ల వ్యవసాయ కళాశాల ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు,గ్రామ ప్రజలు,రైతులు పాల్గొన్నారు.

# గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ ప్రతిపాదిత స్థలాలను పరిశీలించిన ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా బృందం





**తాడేపల్లిగూడెం ప్రతినిధి మే 21 (నేషనలిస్ట్ వాయిస్)**

పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లి గూడెం మండలంలో ప్రతిపాదిత గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి సంబంధించి సాధ్యసాధ్యాలపై ప్రారంభ స్థాయి పరిశీలన (ప్రీ-ఫీజిబిలిటీ స్టడీ) చేపట్టేందుకు ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియాకు చెందిన చెన్నై ప్రాంతీయ కార్యాలయం నుంచి వచ్చిన ఆరుగురు సభ్యుల మల్టీ-డిసిప్లినరీ బృందం వెంకట్రా మన్నగూడెం, జగ్గన్నపేట గ్రామాల్లో గురువారం పర్యటించింది. ఈ పర్యటనలో స్థానిక శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ బోలిశెట్టి శ్రీనివాస్, తాడేపల్లిగూడెం ఇంచార్జి ఆర్డీఓ ప్రవీణ్ కుమార్ రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గీతాంజలి, మండల తహసీల్దార్ టి.రాజరాజేశ్వరి, తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతిపాదిత విమానాశ్రయ స్థలాలను ఎయిర్‌పోర్ట్ అథారిటీ బృందం క్షుణ్ణంగా పరిశీలించింది. భౌగోళిక పరిస్థితులు, భూసేకరణకు అనుకూలత, రవాణా అనుసంధానం, వాతావరణ పరిస్థితులు, భవిష్యత్ విస్తరణ అవకాశాలు, సమీప ప్రాంతాల్లో ఎత్తైన నిర్మాణాలు, హైటెన్షన్ విద్యుత్ లైన్లు వంటి సాంకేతిక అంశాలపై సమగ్రంగా అధ్యయనం నిర్వహించారు. ప్రతి పాదిత ప్రాంతంలో విమానాశ్రయ నిర్మాణానికి అనువైన పరిస్థితులు ఉన్నాయా అనే దానిపై ప్రాథమిక సమాచారాన్ని అధికారులు సేకరిం చారు. అలాగే భూభాగ స్వరూపం, పరిసర గ్రామాల పరిస్థితులు, కనెక్టివిటీ, రహదారి సదుపాయాలపై కూడా పరిశీలనలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బోలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ తాడేపల్లిగూడెం ప్రాంతంలో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ ఏర్పాటుతో ప్రాంతీయ కనెక్టివిటీ గణనీయంగా మెరుగుపడుతుందని తెలిపారు. విమానాశ్రయం ద్వారా పారిశ్రామిక, వాణిజ్య, వ్యవసాయ మరియు పర్యాటక రంగాల అభివృద్ధికి ఊతం లభిస్తుందని, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు విస్తృతంగా పెరిగే అవకాశం ఉందన్నారు. జిల్లా అభివృద్ధికి ఈ ప్రాజెక్ట్ కీలక మైలురాయిగా నిలుస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ ప్రాజెక్ట్‌పై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. పరిశీలన అనంతరం ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా బృందం సేకరించిన వివరాల ఆధారంగా సమగ్ర నివేదికను సిద్ధం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించనున్నట్లు అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్వేయర్లు, విఆర్వోలు, రైతులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సూపర్ 6 అమలుపై చర్చకు సిద్ధమా? పులివెందుల ఎమ్మెల్యేకు టీడిపి నేత వీరాస్వామి సవాల్!

**నందిగామ, మే 21 (నేషనలిస్ట్ వాయిస్ న్యూస్):**



రాజకీయ లబ్ధి కోసం తన సొంత కుటుంబాన్ని ఉపయోగించుకున్న చరిత్ర మాజీ ముఖ్యమంత్రి, పులివెందుల ఎమ్మెల్యే వైఎస్ జగన్మోహన్ రెడ్డిదేనని నందిగామ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వీరంకి వీరాస్వామి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం కంచల గ్రామంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు పులివెందుల శాసనసభ్యుడు జగన్మోహన్ రెడ్డికి కనిపించడం లేదా? అని వీరాస్వామి ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన జగన్‌కు ఒక బహిరంగ సవాల్ విసిరారు."జగన్మోహన్ రెడ్డి.. నీవు ఏ ఊరికి వస్తావో చెప్పు. మా స్థానిక శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్యతో పాటు కూటమి నాయకులమంతా కలిసి నీవు రమ్మన్న గ్రామానికి వస్తాం. అక్కడ ప్రతి ఒక్కరికీ 'సూపర్ సిక్స్' పథకాలు ఎలా అందుతున్నాయో నీ కళ్లకు కట్టినట్లు చూపిస్తాం. చర్చకు నువ్వు సిద్ధమా?" అని వీరాస్వామి సవాల్ చేశారు.గత ప్రభుత్వం కంటే భిన్నంగా, అధికారంలోకి రాగానే వృద్ధాప్య, వికలాంగుల పింఛన్లను రూ. 3,000 నుండి రూ. 4,000కు పెంచిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు.రాష్ట్రంలో అర్హులైన అందరికీ అన్ని సంక్షేమ పథకాలు అందుతున్నప్పటికీ.. అందడం లేదంటూ జగన్మోహన్ రెడ్డి చేస్తున్న అసత్య ప్రచారాలను, దుష్ప్రచారాన్ని ప్రజలందరూ కలిసి తిప్పికొట్టాలని వీరాస్వామి పిలుపునిచ్చారు. రాజధాని అమరావతిలో కూటమి ప్రభుత్వం వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులను వేగంగా పరుగులు పెట్టిస్తుంటే, అది చూసి ఓర్వలేక జగన్ అసూయ, ద్వేషాలతో మాట్లాడుతున్నారని విమర్శించారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని వీరాస్వామి స్పష్టం చేశారు. రాష్ట్రానికి భారీగా పరిశ్రమలు, పెట్టుబడులు తీసుకువస్తూ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న ఘనత ప్రస్తుత కూటమి ప్రభుత్వానిదేనని ఆయన కొనియాడారు. ఈ సమావేశంలో స్థానిక కూటమి నాయకులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# శనగన శ్రీనివాస్ గౌడ్ ను భారీ గజమాలతో సత్కరించిన తెదేపా నాయకులు

**తాడేపల్లిగూడెం ప్రతినిధి మే 21 (నేషనలిస్ట్ వాయిస్)**

తాడేపల్లిగూడెం మండలంలోని నందమూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, క్లస్టర్ 3 ఇంచార్జ్. శనగన శ్రీనివాస్ గౌడ్ ఆంద్రప్రదేశ్ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమితులయ్యారు. ఈయనను గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు రైతు సంఘం నాయకులు. కొప్పినేటి వెంకన్న, పార్టీ నాయకులు. సాదుల శ్రీనివాసరావు, పార్టీ ప్రధాన కార్యదర్శి ములపర్తి నారాయణరావు, నందమురు బీజేపీ నాయకులు తాతకుంట్ల శ్రీనివాసరావు, గ్రామ టీడీపీ నాయకులు. ఆరుగోల్లు వెంకట్రావు, రామగాని పెద్దశ్రీను, చిటికిన వెంకన్న, గన్నవరపు నాగరాజు, కట్టా రాంబాబు తదితరులు గురువారం భారీ గజమాలతో సత్కరించారు. ముందుగా ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా శనగన శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో ఆంధ్రప్రదేశ్ గౌడ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా రాష్ట్ర కమిటీ నాయకులు నియమించారని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని వివరించారు.



# రూపాయి పతనంపై ఆర్‌బిఐ దిద్దుబాటు

## - అధికారులతో గవ్నర్ మల్హోత్రా మంతనాలు

**ముంబయి,మే21 (నేషనలిస్ట్ వాయిస్)**

రూపాయి విలువను స్థిరీకరించడానికి, వడ్డీ రేట్ల పెంపుతో సహా అందుబాటులో ఉన్న అన్ని ప్రత్యామ్నాయ మార్గాలను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) పరిశీలిస్తోందని సంబంధిత అధికారులను ఉద్దేశించి 'బ్లూమ్‌బెర్గ్' గురువారం ఒక నివేదికలో వెల్లడించింది. రూపాయి పతనాన్ని అడ్డుకునేందుకు, తదుపరి కార్యాచరణపై చర్చించేందుకు గవర్నర్ సంజయ్ మల్హోత్రాతో సహా ఆర్‌బీఐ ఉన్నతాధికారులు వరుస అంతర్గత సమావేశాలు నిర్వహించినట్లు ఈ నివేదిక పేర్కొంది. గడిచిన బుధవారం నాటి ట్రేడింగ్‌లో రూపాయి అంతర్గతంగా 96.95 వద్ద రికార్డు స్థాయి కనిష్టానికి పడిపోయింది. ఆ తర్వాత కోలుకుని డాలర్‌తో పోలిస్తే 96.86 వద్ద ముగిసింది. అంతర్జాతీయ మార్కెట్లో డాలర్ ఇండెక్స్ బలంగా ఉండటం, ముడి చమురు ధరలు అధికంగా కొనసాగడంతో డాలర్లకు డిమాండ్ విపరీతంగా పెరిగింది. ఈ పరిణామాల వల్లే రూపాయి విలువ చారిత్రక కనిష్ట స్థాయికి పడిపోయి, కొత్త ముగింపు రికార్డును నమోదు చేసింది. అయితే, గురువారం ఉదయం ట్రేడింగ్‌లో రూపాయి తన సర్వకాలిక కనిష్ట ముగింపు స్థాయి నుండి 41 పైసలు పుంజుకుని అమెరికా డాలర్‌తో పోలిస్తే 96.45కు చేరుకుంది.

# తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో ఘనంగా 'జెండా పండగ'

## - నేరడిగొండలో జెండా ఆవిష్కరించిన

## - మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావు






**ఆదిలాబాద్ జిల్లా మే 21(నేషనలిస్ట్ వాయిస్)**

తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) ఆధ్వర్యంలో నిర్వహించిన 'జెండా పండగ' వేడుకలు ఆదిలాబాద్ జిల్లాలో ఘనంగా జరిగాయి. పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవిత ఆదేశాల మేరకు బోథ్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావు ఆధ్వర్యంలో నేరడిగొండ మండలంలో ఈ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు.

ఉద్యమ స్ఫూర్తిని, తెలంగాణ ఆత్మగౌరవాన్ని ప్రతిబింబించేలా మండల, గ్రామ కేంద్రాల్లో పార్టీ జెండాలను ఆవిష్కరించి తెలంగాణ అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గ్రామాలు, వీధులు పార్టీ జెండాలు, రంగురంగుల తోరణాలతో పండుగ వాతావరణాన్ని తలపించాయి.

కార్యకర్తలు "తెలంగాణ రక్షణ సేన జిందాబాద్" అంటూ నినాదాలు చేస్తూ ఉత్సాహంగా పాల్గొన్నారు. యువత, మహిళలు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఈ సందర్భంగా మాట్లాడిన బోథ్ ఇంచార్జ్ రాథోడ్ బాపూరావు తెలంగాణ హక్కుల రక్షణే పార్టీ ప్రధాన లక్ష్యమని తెలిపారు. "మన జెండా కేవలం వస్త్రం కాదు.. కోట్లాది తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక. నీళ్లు, నిధులు, నియామకాల సాధనలో ఈ జెండా చారిత్రాత్మక పాత్ర పోషించింది" అని అన్నారు.

రాబోయే రోజుల్లో కూడా తెలంగాణ ప్రజల సంక్షేమం, రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం తెలంగాణ రక్షణ సేన నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని పేర్కొన్నారు. కార్యకర్తలు ప్రజల్లో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో బానోత్ వసంత్ రావు, అల్లం విలాస్, తిక్కరెడ్డి రాజేందర్ రెడ్డి, ముస్తఫా, మారుతీ, జ్ఞానేశ్వర్, గుత్తం రెడ్డి, భానుచంద్, పోచన్న గడుగు, లాగిడే సచిన్, ముస్కు గంగారెడ్డి, సూర్యప్రకాశ్ రాథోడ్, సంతోష్, సయ్యద్, ఆడే మహేష్,



జింక నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి సర్పంచులు కృషి చేయాలి

**దేవరకద్ర మే 21నేషనలిస్ట్ వాయిస్**




గ్రామాల అభివృద్ధి కోసం నూతన సర్పంచులు అన్ని విధాల కృషి చేయవలసిన బాధ్యత ఎంతైనా ఉన్నది అని ఆర్ జి పి ఆర్ఎస్ నేషనల్ చైర్మన్ సునీల్ పన్వర్, రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ రాష్ట్ర అధ్యక్షులు రాచ మల్లు సిద్దేశ్వర్, అన్నారు. గురువారము దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో స్థానిక ఫంక్షన్ హాల్ లో దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నూతన సర్పంచులకు శిక్షణ శిబిరాలు నిర్వహించారు. గ్రామాల అభివృద్ధిలో సర్పంచులే కీలకపాత్ర అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.





# వాహన పార్కింగ్ స్థలాల ను పరిశీలించిన వరంగల్ సిపి

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 21**

**(నేషనలిస్ట్ వాయిస్ న్యూస్)**

ట్రై సిటి పరిధిలో ట్రాఫిక్ సమస్యలను అధిగ మించడం హనుమకొండ, వరంగల్ ప్రాంతాల్లో ప్రధాన రోడ్డు మార్గంలో వాహన పార్కింగ్ కోసం అవసరమైన స్థలాలను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్‌సింగ్ గురువారం సంబంధిత అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. గురువారం వరంగల్ పోలీస్ కమిషనర్ ట్రాఫిక్ అధికారుల తో కలసి హనుమకొండ లోని అశోక జంక్షన్, హన్మకొండ చౌరస్తా, ఏనుగుల గడ్డతో పాటు వరంగల్ నగరంలో పోచమ్మ మైదాన్, హెడ్ పోస్టాఫీస్ ప్రాంతాలను సందర్శించి ఈ ప్రాంతాల్లో వాహన పార్కింగ్ ఎర్పాటుకు అవసరమైన స్థల విస్తీర్ణం, సాధ్యా సాధ్యాలపై కమిషనర్ అధికారులతో క్షేత్ర స్థాయిలో అధికారులతో చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రధానంగా ట్రై సిటి ట్రాఫిక్ సమస్య అధిగమించేందుకు వ్యాపార సముదాయాలు, షాపింగ్ మాల్స్ ముందుగా వాహనాలను పార్కింగ్ చేయకుండా భవన సెల్లార్లలో వాహనాలను పార్కింగ్ చేసే విధంగా సంబంధిత వ్యాపారస్తులను ట్రాఫిక్ అధికారులు అదేశించాలని తద్వారా కొద్ది వరకు పార్కింగ్ సమస్యను అధిగమించగలమని పోలీస్ కమిషనర్ పెర్కొన్నారు. ఈ పరిశీలన సిపి వెంట సెంట్రల్ జోన్ డిసిపి దార కవిత, ట్రైనీ ఐపిఎస్ మనీషా నేహ్రా, ట్రాఫిక్



అడిషినల్ డిసిపి ప్రభాకర్ రావు, ట్రాఫిక్ ఎసిపి సత్యనారయణ, ట్రాఫిక్ ఇన్స్‌స్పెక్టర్లు వెంకన్న, సుజాత, హన్మకొండ, మట్టెవాడ ఇన్స్‌సెక్టర్లు శివకుమార్, కరుణాకర్‌తో పాటు ట్రాఫిక్ ఎస్.ఐలు, మున్సిపల్ కార్పోరేషన్ అధికారులు, సిబ్బంది పాల్గోన్నారు.

# పర్యావరణాన్ని కాపాడుకుందాం.. అడవుల నరికివేతను అరికడదాం!

## - బీడీ పొగాకు బేరన్లలో ప్రత్యామ్నాయ ఇంధనాలు వాడాలి:

## - విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్‌కు 'బంజారా భజరంగీ భేరి' వినతి

**టి. నర్సాపురం, మే 21:(నేషనలిస్ట్ వాయిస్)**

ఏజెన్సీ, మెట్ట ప్రాంతాల్లో పొగాకు బేరన్ల కోసం విచ్చలవిడిగా అడవులను, తోటలను నరికివేయడం వల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతింటోందని, దీనిపై అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని 'బంజారా భజరంగీ భేరి' మరియు పర్యావరణ రంగం జిల్లా కన్వీనర్ జరభల వెంకట కృష్ణ ప్రసాద్ నాయక్ డిమాండ్ చేశారు. గురువారం ఏలూరు జిల్లా టీ. నర్సాపురం మండల కార్యాలయంలో విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్ సునీల్‌కు వారు ఒక వినతిపత్రాన్ని అందజేశారు. అలాగే ఈ సందర్భంగా పర్యావరణ ప్రతినిధులు మాట్లాడుతూ పొగాకు బేరన్లకు ఇంధనంగా వాడేందుకు జీడి, మామిడి తోటలతో పాటు అడవులను విపరీతంగా నరికివేస్తుండటంతో పర్యావరణానికి తీవ్ర నష్టం వాటిల్లుతోంది. అలాగే అడవుల నరికివేత కారణంగా వర్షపాతం తగ్గి, భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి .అంతే కాకుండా అడవుల్లో ఆహారం లభించకపోవడంతో కోతులు పెద్ద సంఖ్యలో గ్రామాలు, పొలాలపై పడి పంటలను, ఆస్తులను ధ్వంసం చేస్తున్నాయి అని అన్నారు. అలాగే భూక్యా వేణు గోపాల్ నాయక్, సంఘ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ "నేటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి పొగాకు బేరన్లలో పుల్లలకు బదులుగా నేలబొగ్గు, సోలార్ పవర్ వంటి ప్రత్యామ్నాయ ఇంధనాలను వాడేలా వ్యవసాయ శాఖ అధికారులు రైతుల్లో అవగాహన కల్పించాలి. బేరన్ల ఆధునీకరణకు ప్రభుత్వం నుండి సబ్సిడీలు అందేలా చర్యలు తీసుకుని, ఈ ప్రాంత అడవులను, జీవవైవిధ్యాన్ని కాపాడాలి." అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ రంగం జిల్లా కన్వీనర్ జరభల వెంకట కృష్ణ ప్రసాద్ నాయక్, సంఘ ప్రధాన కార్యదర్శి భూక్యా వేణు గోపాల్ నాయక్ మరియు పర్యావరణ ప్రేమికులు తదితరులు పాల్గొన్నారు.




# వైకాపా దౌర్జన్యాలపై గళం

## - పోలవరంలో ఘనంగా వీధి సుబ్రహ్మణ్యం, డాక్టర్ సుధాకర్ సంస్మరణ

## ఏపీ ట్రైకార్ చైర్మన్ బోరగం శ్రీనివాసులు

**పోలవరం మే 21 (నేషనలిస్ట్ వాయిస్ )**



గత వైకాపా ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో దళిత, ఎస్సీ సామాజిక వర్గాలపై జరిగిన అరాచకాలు, అణచివేతకు వ్యతిరేకంగా మరియు బాధితుల స్మరార్థం పార్టీ అధిష్టానం పిలుపు మేరకు పోలవరం నియోజకవర్గంలో ప్రత్యేక సంస్మరణ కార్యక్రమాలు నిర్వహించారు.పోలవరం నియోజకవర్గ ఇంచార్జ్ & ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు ముఖ్య నేతృత్వంలో నియోజకవర్గంలోని పలు ఎస్సీ కాలనీలలో పార్టీ నిర్దేశించిన విధానాలను పాటిస్తూ ఈ కార్యక్రమాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టారు, వీధి సుబ్రహ్మణ్యం సంస్మరణ సభగత ప్రభుత్వ కాలంలో దారుణ హత్యకు గురైన వీధి సుబ్రహ్మణ్యం సంస్మరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బొరగం శ్రీనివాసులు సుబ్రహ్మణ్యం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైకాపా హయాంలో ఎస్సీలపై జరిగిన ప్రధాన దౌర్జన్యాలను, అరాచకాలను ఈ సందర్భంగా ప్రజలకు వివరిస్తూ, దళితుల పక్షాన ప్రస్తుత ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. డాక్టర్ సుధాకర్ సంస్మరణ సభఅదే విధంగా, వైకాపా ప్రభుత్వ వేధింపులకు బలైన డాక్టర్ సుధాకర్ సంస్మరణ కార్యక్రమాన్ని ఘనంగానిర్వహించా రు.డాక్టర్ సుధాకర్ చిత్రపటానికి నివాళులర్పించిన అనంతరం బొరగం శ్రీనివాసులు మాట్లాడుతూ... నాడు నిరంకుశ పాలనలో ప్రజాస్వామ్యాన్ని, దళిత మేధావుల హక్కులను ఎలా కాలరాశారో గుర్తుచేశారు. బాధితుల త్యాగాలను స్మరిస్తూ, కాలనీల్లోని ఎస్సీ సోదరులకు ధైర్యాన్ని నింపారు. పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు ఈ రెండు రోజుల కార్యక్రమాలను నేరుగా, స్థానిక ప్రజలతో కలిసి వైకాపా ప్రభుత్వ దమనకాండపై చర్చించారు.ఈ కార్యక్రమం లో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులను పరిశీలించిన డ్వామా పీడీ విజయలక్ష్మి,ఎంపీడీఓ శ్రీనివాసరావు

బాపట్ల : మే 21 (నేషనలిస్ట్ వాయిస్)

" జల హారతి - జలధార " కార్యక్రమంలో భాగంగా బాపట్ల జిల్లా కర్లపాలెం మండలం డిండివారిపాలెం గ్రామంలోని మంచినీటి చెరువు వద్ద జరుగుతున్న ఉపాధి హామీ పనులను గురువారం డ్వామా పీడీ విజయలక్ష్మి,కర్లపాలెం ఎంపీడీఓ అద్దురి శ్రీనివాసరావు ఆకస్మికంగా పరిశీలించారు.చెరువులో చేపడుతున్న పనుల పురోగతి,కార్మికుల హాజరు,పనుల నాణ్యతపై వారు ఆరా తీశారు.ఈ సందర్భంగా ఉపాధి హామీ కార్మికులకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు.ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని కార్మికుల కోసం టెంట్లు ఏర్పాటు చేయడంతో పాటు మెడికల్ కిట్లు,ఓఆర్ఎస్ ప్యాకెట్లు,మంచినీటి సదుపాయం కల్పించినట్లు అధికారులు తెలిపారు.కార్మికుల ఆరోగ్య భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని సూచించారు.పనులు వేగవంతంగా,నాణ్యతతో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.



# నాపై అసత్య ప్రచారం చేస్తే కేసులు తప్పవు

# జనసేన వీరాభిమాని పింగుల మధు ఆగ్రహం

- పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు వీరాభిమానిగా నా ఎదుగుదలను చూసి ఓర్వలేకే కుట్రలు!
- దుష్ప్రచారం చేస్తున్న వారి పేర్లను మే 22 తేదీన ప్రకటిస్తా..
- ఎస్సీ కమిషన్, మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తానని వెల్లడి

పోలవరం, మే 21:(నేషనలిస్ట్ వాయిస్)

తన ఎదుగుదలను ఓర్వలేక ప్రచార మాధ్యమాల్లో కొందరు కావాలనే అసత్య ప్రచారం చేస్తున్నారని, అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం ఖాయమని జనసేన నాయకుడు, సామాజిక కార్యకర్త, దళిత నేత పింగుల మధు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం నాడు ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఒక ప్రకటన విడుదల చేశారు. జనసేనాని సైనికుడిగా, పోలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే (చిర్రి బాలరాజు) వీరాభిమానిగా, అంబేద్కర్ ఆశయ సాధకుడిగా తాను సామాజిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈ ప్రాంత ప్రజల్లో తనకు వస్తున్న మంచి గుర్తింపును చూసి ఓర్వలేక, ఈర్ష్యాద్వేషాలతో కొందరు గిట్టని వారు తనపై సామాజిక మాధ్యమాల్లో, ఇతర ప్రచార సాధనాల్లో దుష్ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. "నా ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేలా కొందరు చేస్తున్న ఈ కుట్రలను ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు, రాజకీయ పార్టీల నాయకులు ఖండించాలని." పింగుల మధు తెలిపారు. ఈ అసత్య ప్రచారాల వల్ల తాను తీవ్ర మానసిక ఆవేదనకు లోనయ్యానని మధు పేర్కొన్నారు. ఈ వ్యవహారాన్ని చాలా సీరియస్‌గా తీసుకుంటున్నామని, తనకు ఎంతగానో నమ్మకస్తులైన ఎమ్మెల్యే చిర్రి బాలరాజుతో పాటు, పోలీసులకు, మానవ హక్కుల కమిషన్‌కు, ఎస్సీ కమిషన్‌కు తగిన సాక్ష్యాధారాలతో సహా లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయనున్నట్లు వెల్లడించారు. తనపై దుష్ప్రచారం చేస్తున్న వారి పేర్లను రేపు (శుక్రవారం) బహిరంగంగా ప్రకటిస్తానని స్పష్టం చేశారు. తనను ఎంతగా తొక్కేయాలని చూసినా.. పడిలేచిన కెరటంలా, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్ఫూర్తితో ప్రజాసేవలో మరింత ఎత్తుకు ఎదుగుతానని పింగుల మధు పూర్తి ఆత్మవిశ్వాసాన్ని వ్యక్తం చేశారు.



# రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుంది

## - ఎమ్మెల్యే జిఎంఆర్

దేవరకద్ర మే 21 నేషనలిస్ట్ వాయిస్

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు. గురువారం నియోజకవర్గ కేంద్రంలో స్థానిక రైతు వేదిక వద్ద ప్రభుత్వం ఆధ్వర్యంలో 50% సబ్సిడీతో రైతులకు పచ్చి రొట్టె విత్తనాలు జీలుగా విత్తనాలు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వము రైతుబంధు నెపంతో రైతులకు ఇచ్చే అన్ని సబ్సిడీలను ఎగ్గొట్టడం జరిగిందని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వెంటనే ఆర్థిక వ్యవస్థను చక్క దిద్దుకుంటూ రైతులకు రుణమాఫీ చేయడముతో పాటు వ్యవసాయ పనిముట్లపై సబ్సిడీపై విత్తనాలు కూడా పంపిణీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ దమయంతి గోవర్ధన్ రెడ్డి, వైస్ చైర్మన్ యుగంధర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు అంజల్ రెడ్డి, రాఘవేంద్ర రెడ్డి, కౌన్సిలర్లు, వ్యవసాయ అధికారి రాజేంద్ర అగర్వాల్, ఎంపీడీవో శ్రీనివాసరావు, మార్కెట్ చైర్మన్ లు రైతులు తదితరులు పాల్గొన్నారు.





# కొయ్యలగూడెం మండల ఎంపీపీ దంపతులకు ఘనంగా వివాహ మహోత్సవ శుభాకాంక్షలు

కొయ్యలగూడెం, మే 21: (నేషనలిస్ట్ వాయిస్)

ఏలూరు జిల్లా కొయ్యలగూడెం మండల పరిషత్ అధ్యక్షులు (ఎంపీపీ) గంజి మాల రామారావు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు గంజి మాల దేవి దంపతులకు మండల వ్యాప్తంగా వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ఈరోజు వారు తమ పెళ్లిరోజును జరుపుకుంటున్న సందర్భంగా పలువురు ప్రముఖులు, వైఎస్సార్సీపీ నాయకులు మరియు కార్యకర్తలు వారికి సాదర అభినందనలు తెలియజేస్తున్నారు. అలాగే మండల అభివృద్ధిలో మరియు ప్రజా సేవలో నిరంతరం ముందుంటూ, తమదైన ముద్ర వేసుకున్న ఈ ఆదర్శ దంపతులు మరెన్నో ఇలాంటి సుఖసంతోషాలతో కూడిన వివాహ వేడుకలను జరుపుకోవాలని ఆకాంక్షించారు.కొయ్యలగూడెం మండల ప్రచార కమిటీ అధ్యక్షులు డాక్టర్ వాసు ఈ సందర్భంగా ఎంపీపీ గంజి మాల రామారావు, ఆహార కమిషన్ సభ్యులు గంజి మాల దేవి దంపతులకు ప్రత్యేకంగా వివాహ నిశ్చితార్థ/వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.అంతేకాకుండా ప్రజాసేవలో ఎల్లప్పుడూ నిమగ్నమై ఉండే గంజి మాల రామారావు,గంజిమాల దేవి ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు సంతోషంగా వర్ధిల్లాలని, భగవంతుని ఆశీస్సులు వారికి ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా కోరారు.ఈ వేడుకను పురస్కరించుకుని మండలంలోని పలువురు ముఖ్య నాయకులు, అభిమానులు సామాజిక మాధ్యమాల ద్వారా మరియు స్వయంగా కలిసి శుభాకాంక్షల వర్షం కురిపిస్తున్నారు.



# రాజీవ్ గాంధీ ఆశయాలు నెరవేర్దాం

దేవరకద్ర మే 21 నేషనలిస్ట్ వాయిస్

దివంగత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ ఆశయాలను ప్రతి ఒక్కరు కూడా నెరవేర్చాలని ఆర్జీ పీ ఆర్ఎస్ నేషనల్ చైర్మన్ సునీల్ పన్వర్ కోరారు. దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో గురువారం దివంగత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలేసి ఘనంగా నివాళులర్పించారు. రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలు మరువలేనని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ రాష్ట్ర అధ్యక్షులు రాచమల్లు సిద్దేశ్వర్, స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ దమయంతి గోవర్ధన్ రెడ్డి, వైస్ చైర్మన్ యుగంధర్ రెడ్డి, టిపిసిసి ఆర్గనైజర్ సెక్రటరీ అరవింద్ కుమార్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంజల్ రెడ్డి, రాఘవేంద్ర రెడ్డి, సయ్యద్ ఫారుక్ అలీ, కౌన్సిలర్ సభ్యులు, వివిధ గ్రామాల పార్టీ సర్పంచులు గ్రామ కమిటీ అధ్యక్షులు బూత్ కమిటీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.







# ఎంజేపీ గురుకులాలకు బ్రాండ్ ఇమేజ్ తీసుకు రావాలి

## - మంత్రి పొన్నం ప్రభాకర్

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 21 (నేషనలిస్ట్ వాయిస్ న్యూస్)



మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలు రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో 10వ తరగతి, ఇంటర్ ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలలను అభినందించగా, తక్కువ ఫలితాలు సాధించిన ప్రిన్సిపాల్స్‌కు హెచ్చరికలు జారీ చేశారు. 8వ తరగతి నుంచే నీట్, ఎంసెట్ వంటి పోటీ పరీక్షలకు విద్యార్థుల ను సిద్ధం చేయాలని, ప్రతి గురుకులంలో కంప్యూటర్ ల్యాబ్‌లు ఏర్పాటు చేస్తామ ని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు క్రీడలు, సైన్స్, ఏఐ వంటి రంగాల్లో ప్రోత్సాహం కల్పించాలని సూచించారు.




# పుల్వామా ఉగ్రదాడి సూత్రధారి హతం

## ఆక్రమిత కాశ్మీర్‌లో దుండగుల చేతిలో హతం

న్యూఢిల్లీ,మే21 (నేషనలిస్ట్ వాయిస్)

2019 పుల్వామా ఉగ్రదాడికి కీలక సూత్రధారిగా భావిస్తున్న హమ్జా బుర్హాన్ పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌లో హతమైనట్లు సమాచారం. ముజఫరాబాద్‌లో గుర్తు తెలియని వ్యక్తులు కాల్పులు జరపడంతో అతడు మృతి చెందినట్లు వార్తలు వస్తున్నాయి. 2019 ఫిబ్రవరి 14న జమ్మూ కశ్మీర్‌లోని పుల్వామాలో సీఆర్పీఎఫ్ కాన్వాయ్‌పై జరిగిన ఆత్మాహుతి దాడిలో 40 మంది జవాన్లు మరణించారు .పుల్వామా దాడికి పాకిస్థాన్‌కు చెందిన జైష్-ఎ-మహ్మద్ ఉగ్రసంస్థ బాధ్యత వహించింది. జైష్-ఎ-మహ్మద్ సంస్థకు అనుబంధంగా పని చేసిన హమ్జా బుర్హాన్ పుల్వామా దాడి ప్రణాళికలో కీలక పాత్ర పోషించాడని భారత దర్యాప్తు సంస్థలు అనుమానించాయి. తాజాగా అతడు గుర్తు తెలియని వ్యక్తుల చేతుల్లో హతమవడం సంచలనంగా మారింది . ఇటీవల పాకిస్థాన్‌లో భారత వ్యతిరేక ఉగ్రవాదులు వరుసగా గుర్తు తెలియని వ్యక్తుల దాడుల్లో హతమవుతున్న ఘటనలు పెరుగుతున్నాయి.

# కోర్టు ఆదేశాలతో నిందితుడి అరెస్టు

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 21 (నేషనలిస్ట్ వాయిస్ న్యూస్)

హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండలం అనంతసాగర్ గ్రామంలో జరిగిన చోరీ కేసులో ప్రధాన నిందితుడిని హసన్‌పర్తి పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల వివరాల ప్రకారం 2023 జూలై 29న అనంతసాగర్ గ్రామంలో జరిగిన చోరీ ఘటనకు సంబంధించి కేసు నమోదు చేశారు. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న బొండా రాంరెడ్డిని అప్పట్లో అరెస్టు చేసి పరకాల సబ్ జైలుకు తరలించారు. అనంతరం కోర్టు విచారణ లకు నిందితుడు నిరంతరం హాజరు కాకపోవడంతో న్యాయస్థానం అరెస్టు వారెంట్ జారీ చేసింది. ఈ మేరకు గురువారం హసన్‌పర్తి పోలీసులు నింది తుడిని అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరు పరిచారు. అనంతరం న్యాయస్థానం ఆదేశాల మేరకు తిరిగి పరకాల సబ్ జైలుకు తరలించినట్లు ఇన్‌స్పెక్టర్ మహేందర్ తెలిపారు.

# చిన్నారుల్లో భారతీయ సంస్కృతి నైతిక విలువల పెంపుకు ప్రత్యేక శిక్షణ..





దేవరకద్ర మే 21 నేషనలిస్ట్ వాయిస్



నరులు భారతీయ సంస్కృతి నైతిక విలువ ల పెంపునకు ప్రత్యేక శిక్షణ ఎంతో అవసరం అని నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి కొండ ప్రశాంత్ రెడ్డి అన్నారు. రెండవ రోజు గురువారము మండల పరిధిలోని డోకూరు గ్రామ శివారులో ఉన్న తపవన్ పాఠశాల వద్ద సంస్కార శాల యాగ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రంలోనే తొలిసారిగా దేవరకద్రలో నిర్వహిస్తున్న "సంస్కార శాల" ప్రత్యేక శిక్షణ తరగతులు విశేష ఆదరణ పొందుతున్నాయి. చిన్నారుల్లో భారతీయ సంస్కృతి, నైతిక విలువలు, ఆధ్యాత్మికత మరియు క్రమశిక్షణ పెంపొందించేందుకు చేపట్టిన ఈ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది.శ్రీవత్స వైదిక్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డోకుర్ పవన్ కుమార్ రెడ్డి సహకారంతో దేవర కద్రలోని తపోవన్ పాఠశాలలో ఆరు రోజులపాటు ఈ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. 09నుండి 17 సంవత్సరాల వయస్సు గల చిన్నారులకు యోగా, ప్రాణాయామం, శారీరక వ్యాయామాలు, ధ్యానం, మనో వికాసం, భారతీయ సంస్కృతి మరియు నైతిక విలువలపై ప్రత్యేక శిక్షణ అందిస్తున్నారు. చిన్నారులు ఉత్సాహంగా పాల్గొంటుండగా, తల్లిదండ్రుల నుంచి కూడా విశేష స్పందన లభిస్తోంది.ఈ సందర్భంగా కాశి, అయోధ్య వంటి ఆధ్యాత్మిక క్షేత్రాల నుంచి వచ్చిన విద్వాంసులు మాట్లాడుతూ.. నేటి సమాజంలో పిల్లలకు కేవలం విద్య మాత్రమే కాకుండా సంస్కారం కూడా అత్యంత అవసరమని పేర్కొన్నారు. సంస్కార శాల ద్వారా చిన్నారుల్లో మంచి అలవాట్లు, క్రమశిక్షణ, దేశభక్తి, ఆధ్యాత్మిక భావనలు పెంపొందుతాయని తెలిపారు.భవిష్యత్ తరాలకు భారతీయ సంస్కృతి పరిరక్షణ ఎంతో అవసరమనే ఉద్దేశంతో నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాల నుంచి 70 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు. దేవరకద్రలో ప్రారంభమైన ఈ సంస్కార శాల రాష్ట్రవ్యాప్తంగా ఆదర్శంగా నిలుస్తుందని స్థానిక ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఈ కార్యక్రమంలో రాజ మల్లారెడ్డి,చిన్న,వెంకట్ రెడ్డి, రాజు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎండల వేళ ఉపాధి కూలీలకు ఊరట మధ్యాహ్నపు వారి గూడెంలో మజ్జిగ పంపిణీ లో కూటమి సైన్యం

మధ్యాహ్నపువారిగూడెం మే 21 (నేషనలిస్ట్ వాయిస్)

భగభగమండే ఎండల్లో ఉపాధి హామీ పనులు చేస్తూ చెమటోడుస్తున్న శ్రామికులకు అండగా నిలిచిన కూటమి సైన్యం ఏలూరు జిల్లా, టీ. నరసాపురం మండలం మధ్యాహ్నపు వారి గూడెం గ్రామంలో గురువారం ఉపాధి హామీ కూలీల దాహార్తిని తీర్చేందుకు ప్రత్యేకంగా చల్లటి మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా క్షేత్రస్థాయిలో పని చేసే కూలీలు వడదెబ్బకు గురికాకుండా ఉండేందుకు కూటమి సైన్యం ఈ చొరవ తీసుకుంది. పనులు జరుగుతున్న ప్రదేశానికి నేరుగా వెళ్లి, కూలీలందరికీ గ్లాసుల నిండా చల్లటి మజ్జిగను అందజేశారు. ఈ సేవా కార్యక్రమంలో కూటమి ప్రముఖ నాయకులు డాక్టర్ రాంబాబు కూటమి సైన్యం ప్రతినిధులు వరికూటి రాజేష్, తమ్మిశెట్టి మణికంఠ, తమ్మిశెట్టి వీరస్వామి, ఎల్లే సురేష్, మరియు దూరపల్లి ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ రాంబాబు మాట్లాడుతూ.. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున శ్రామికులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఆరోగ్యమే మహాభాగ్యమని పేర్కొన్నారు. అంతేకాకుండా తీవ్రమైన ఎండలో తమకు చల్లటి మజ్జిగ అందించి ఆదరించిన వారికి ఉపాధి కూలీలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.





# దివ్యాంగులకు త్వరిత గతిన సదరం సర్టిఫికెట్లు, యుడిఐడి కార్డులు అందించాలి

## - ప్రత్యేక క్యాంపులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్





ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 21 (నేషనలిస్ట్ వాయిస్ న్యూస్)

హనుమకొండ జిల్లాలో దివ్యాంగుల కోసం ప్రభుత్వ ఎంజీఎం ఆసుపత్రి ప్రభుత్వ ప్రాంతీయ కంటి ఆసుపత్రిలో నిర్వహిస్తున్న ప్రత్యేక సదరం, యుడిఐడి క్యాంపు లను గురువారం జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ పరిశీలించారు. ఈ సందర్భంగా క్యాంపుల్లో నిర్వహిస్తున్న వైద్య పరీక్షలు, అసెస్‌మెంట్ ప్రక్రియ, అప్లోడ్ విధానం దివ్యాంగులకు కల్పిస్తున్న సౌకర్యాలను కలెక్టర్ పరిశీలించారు. దివ్యాంగులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అక్కడి కక్కడే సదరం సర్టిఫికెట్లు జారీ చేసే విధానాన్ని స్వయంగా పర్యవేక్షించారు. దివ్యాంగులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సదరం సర్టిఫికెట్లు యుడిఐ డి కార్డులను త్వరితగతిన అందజేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. క్యాంపులకు వచ్చే దివ్యాంగుల కోసం త్రాగునీరు, కుర్చీలు, ప్రత్యేక కౌంటర్లు తదితర మౌలిక సదుపాయాలు సమృద్ధిగా కల్పించాలని సూచించారు.సదరం సర్టిఫికెట్ ప్రక్రియ పూర్తయిన అనంతరం యుడిఐడి కార్డులను లబ్ధిదారుల ఇళ్లకు నేరుగా స్పీడ్ పోస్టు ద్వారా చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు. దివ్యాంగులకు ప్రభుత్వ సేవలు మరింత సులభంగా, వేగవంతంగా అందేలా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ మేన శ్రీనివాస్, ఎంజీఎం ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ భరత్ కుమార్, ప్రాంతీయ కంటి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హరీష్ చంద్ర రెడ్డి, డీపీఎం (పెన్షన్స్) శ్రీనివాస స్వామి తదితరులు పాల్గొన్నారు.

# గుడిబండలో ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్న యువకులు

దేవరకద్ర మే 21 నేషనలిస్ట్ వాయిస్

మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో ఉన్న వాగులో నుంచి అక్రమంగా ఇతర గ్రామాలకు ఇసుకను బుధవారం రాత్రి తరలిస్తుండగా యువకులు పట్టుకొని గ్రామపంచాయతీలో పెట్టారు. అక్కడ ట్రాక్టర్లకు గాలి తీసి పెట్టారు. ఈ విషయాన్ని పోలీసులకు సమాచారం ఇచ్చినా కూడా ఎవరూ పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అక్రమంగా ఇసుక రవాణా చేయడం వల్ల భూగర్భ జలాలు పూర్తిగా ఎండిపోతున్నాయని రైతులు అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి అక్రమ పుష్కరణకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.





# సీసీఎస్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ బీ.ఉమామహేశ్వర్



బాపట్ల : మే 21 ( నేషనలిస్ట్ వాయిస్ )



చెట్ల వల్ల ఆహ్లాదకరమైన,ప్రశాంతమైన వాతావరణం ఏర్పడుతుందని బాపట్ల జిల్లా ఎస్పీ బీ.ఉమామహేశ్వర్ తెలిపారు.గురువారం ఎస్పీ జిల్లా సీసీఎస్ పోలీస్ స్టేషన్ ను సందర్శించి, స్టేషన్ పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు.స్టేషన్ ఆవరణలో వివిధ కేసుల్లో సీజ్ చేసిన ద్విచక్ర వాహనాలను పరిశీలించిన ఎస్పీ, వాటికి సంబంధించిన చట్టపరమైన ప్రక్రియను వేగవంతం చేసి,అసలైన బాధితులకు త్వరితగతిన అప్పగించేలా తగిన చర్యలు తీసుకోవాలని అధికారును ఆదేశించారు.జిల్లాలో నమోదైన దొంగతనం కేసుల రికవరీ పురోగతిపై ఆరా తీసిన ఆయన,రికవరీ శాతాన్ని మరింత పెంచాలని సూచించారు.సమాజంలో నేరాల నియంత్రణ కోసం పాత నేరస్థుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని,అందుకోసం ప్రత్యేక నిఘా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని ఆదేశించారు.అనంతరం ఎస్పీ సీసీఎస్ పోలీస్ స్టేషన్ ఆవరణలోని మొక్కలకు నీటిని అందించడానికి ఏర్పాటు చేసిన మోటార్,నీటి పంపింగ్ సిస్టంను ప్రారంభించి,ఆ పరిసరాలలో కొబ్బరి మొక్కను నాటారు.పోలీస్ స్టేషన్లు,కార్యాలయాల ఆవరణలో ఉన్న కాళీ ప్రదేశాలలో మొక్కలు నాటలని పోలీస్ అధికారులకు తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో రానున్న 4 రోజుల్లో పలు ప్రాంతాల్లో ఎండల తీవ్రత అధికంగా ఉన్నందున ప్రజలు,విధుల్లో ఉన్న పోలీస్ సిబ్బంది వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని ఎసపీ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీసీఎస్ డీఎస్పీ పీ.జగదీశ్ నాయక్,ఇన్స్పెక్టర్ పీ.ప్రేమయ్య,ఎస్ బీ ఇన్స్పెక్టర్ జీ.నారాయణతో పాటు ఇతర పోలీస్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# మార్పు రావడం అంటే రైతు ఆత్మహత్య చేసుకోవడమా

చిన్న శంకరంపేట్ మే 21,( నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి)



మెదక్ నియోజకవర్గం టిఆర్ఎస్ ఇంచార్జి వీరప్ప గారి రమేష్ గౌడ్ బట్టి అజయ్- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వడ్లు కొనుగోలు చేయలేని పరిస్థితి తెలంగాణలో ఏర్ప డిందని రోజుల తరబడి రైతులు పగలు రాత్రి వడ్ల కొనుగోలు కేంద్రాల వద్ద ఉంటూ అనేక ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని మెదక్ నియోజకవర్గ ఇన్చార్జి వీరప్ప గారి రమేష్ గౌడ్ బట్టి అజయ్ అన్నారు గురువారం చిన్న శంకరంపేట్ మండల పరిధిలోని అగ్రహారం గ్రామంలో చనిపోయిన రైతు రాజయ్య కుటుంబాన్ని టిఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షురాలు కవితక్క ఆదేశాల మేరకు మండల ఇన్చార్జి కేవల్ నందకిషోర్ ఆధ్వర్యంలో పరామర్శించి కుటుంబానికి సానుభూతి వ్యక్తం చేశారు అజయ్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం చేశారు రాజయ్య రైతు కుటుంబానికి వెంటనే కోటి రూపాయలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని వారి కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు వారి వెంట ఈ రమేష్ తదితరులు ఉన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు అల్పాహారం సర్పంచ్ రవీందర్ నాయక్

(కుల్కచర్ల : నేషనలిస్ట్ వాయిస్ : మే : 22)

గురువారం కుల్క చర్ల మండల పరిధిలోని చెరువు ముందలి తండా (ఏ) గ్రామపంచాయతీ నందు ఉదయం ఖాళీ కడుపుతో ఉపాధి హామీ పనులకు వెళ్తున్న కూలీలకు సర్పంచి రవీందర్ నాయక్ అల్పాహారాన్ని, త్రాగడానికి పరిశుభ్రమైన మంచిటిని అందించడంతోపాటు పని చేసేటప్పుడు కొంత సమయం విశ్రాంతి తీర్చుకోవడానికి పందిరి వేయించడం జరిగింది. అంతేకాకుండా చెరువు ముందల తండా గ్రామపంచాయతీలో జరుగుతున్న ఉపాధి పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రవీందర్ నాయక్ మాట్లాడుతూ.... ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ఉదయాన్నే పని ప్రదేశానికి చేరుకొని ప్రభుత్వం నిర్ణయించిన కొలతల ప్రకారం పనులు కొనసాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జ్యోతి, ఉప సర్పంచ్ టోప్యా, టెక్నికల్ అసిస్టెంట్ మహేశ్వరి, ఫీల్డ్ అసిస్టెంట్ చంద్రమౌళి మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



# వడ్ల కొనుగోలు లో ప్రభుత్వం జాప్యం వ్యవహరించడం పై అంబాజీపేట లో రైతుల ధర్నా

-ప్రతిరోజూ అన్ని చోట్ల రైతులు ధర్నాలు రాస్తారోకోలు నిర్వహిస్తున్న ప్రభుత్వానికి చినకుట్టినట్టుకూడ లేదా...?

-ప్రజా పాలన కాదు ఇది రైతుల పట్ల రాక్షస పాలన

-వారం రోజులకొక్క లారీ రావడం తో రైతులకు తీవ్ర ఇబ్బందులు కలుగజేస్తున్న ప్రభుత్వం

చిన్న శంకరంపేట మే 21,శంకరంపేట్ ( నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి)

మండలం అంబాజీపేట గ్రామంలో రైతుల పట్ల నిర్లక్ష్యం వ్యవహరిస్తున్న ప్రభుత్వం పై రైతులు ఆగ్రహంతో చేగుంట మెదక్ రోడ్డు పై ధర్నాకు దిగారు. మార్చి 29 రోజు వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తే ఈరోజు వరకు 3 లారీలు మాత్రమే వచ్చాయి. దీని ద్వారా ఎండిపోయిన ధాన్యం వర్షాలకు తడిసిపోయి. తిరిగి మళ్ళీ ఆరబెట్టడం జరుగుతుంది. టాపర్ల కి ఒక ఎకరాకు 2 నుండి 3వేల వరకు అవుతుంది అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా ప్రభుతం మొద్దు నిద్ర వదిలి సకాలంలో లారీలు పంపించే ప్రయత్నం చేయాలి రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై సంఘటన స్థలానికి చేరుకొని రైతులకు సముదాయించారు రోజు ఒక లారీని పంపిస్తానని రైతులకు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు పాల్గొన్నారు





# దేశ చరిత్రను తిరగరాసిన నాయకుడు రాజీవ్ గాంధీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్నగర్ ( నేషనలిస్ట్ వాయిస్ జిల్లా రిపోర్టర్) మే 21

దేశ చరిత్రను తిరగరాసిన నాయకుడు రాజీవ్ గాంధీ అని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. భారతదేశ మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా అశోక్ టాకీస్ చౌరస్తా వద్ద వారి విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశం మొత్తం కన్నీరు పెట్టించిన ఆ దురదినం మన దేశ చరిత్రలో ఎప్పటికీ మరిచిపోలేని రోజు అని అన్నారు. రాజీవ్ గాంధీ యువ ప్రధానిగా దేశానికి కొత్త దిశ చూపించారని, ఆయన కళ్ళలో ప్రేమ, మాటల్లో మృదుత్వం, వ్యక్తిత్వంలో హుందాతనం స్పష్టంగా కనిపించేవన్నారు. తల్లి ఇందిరా గాంధీ హత్య అనంతరం దేశం కష్టాల్లో ఉన్న సమయంలో బాధను జీర్ణించుకుని ప్రజలను ఏకం చేసి దేశ పునర్నిర్మాణానికి ఆయన కృషి చేశారని గుర్తు చేశారు. ఆయన పాలనలో దేశ ఐక్యతకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చారని, నాగాలాండ్, మిజోరాం, మణిపూర్ వంటి ఈశాన్య రాష్ట్రాల్లో శాంతి చర్చలు జరిపి, ప్రజలకు గౌరవం కల్పించే విధంగా నిర్ణయాలు తీసుకున్నారని చెప్పారు. దేశాభివృద్ధికి పునాది వేసిన నాయకుడిగా ఆయన గుర్తింపు పొందారని, పంచాయతీ రాజ్ వ్యవస్థ బలపరిచి, స్థానిక సంస్థలకు అధికారాల వికేంద్రీకరణ, కంప్యూటర్, సాంకేతిక రంగాలకు ప్రోత్సాహం వంటివి అన్నీ ఆయన దూరదృష్టిని ప్రతిబింబిస్తాయని ఆయన చెప్పారు. భారతదేశంలో కంప్యూటర్ యుగానికి నాంది పలికిన నాయకుడు కూడా ఆయనే అని ఆయన స్పష్టం చేశారు. ఈరోజు మన దేశం ప్రపంచ దేశాలతో పోటీ పడుతున్న స్థాయికి రావడానికి ఆయన వేసిన బాట ఎంతో కీలకం అని ఆయన చెప్పారు. దురదృష్టవశాత్తు ఉగ్రవాద దాడిలో ఆయన ప్రాణాలు కోల్పోయారని. ఆయన మరణం దేశానికి తీరని నష్టం అని, అయినా ఆయన ఆశయాలు, సిద్ధాంతాలు మన హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని ఆయన చెప్పారు. ప్రతి సంవత్సరం మే 21ను ఉగ్రవాద వ్యతిరేక దినంగా పాటిస్తూ, ఆయన త్యాగాన్ని స్మరించుకుంటూ, భౌతికంగా మనతో లేకపోయినా, ఆయన చూపిన మార్గం, ఆశయాలు మనకు ఎల్లప్పుడూ ప్రేరణగా నిలుస్తాయని. ఆయన కలల భారతదేశ నిర్మాణానికి మనం అందరం కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో



రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్, నగర మేయర్ గుమ్మాల మమత శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ మారే పల్లి సురేందర్ రెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, సిరాజ్ ఖాద్రీ, ఎస్సీ సెల్ చైర్మన్ సాయిబాబా, సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ కార్యనిర్వాహక అధ్యక్షులు అజ్మత్ అలి, కార్పొరేటర్లు రమేష్ రెడ్డి, పెద్ద గొల్ల నర్సింహులు, గులాం జహీర్, రమేష్ బాబు, ప్రశాంత్ , నాయకులు బి.మోహన్ బాబు, రియాజ్, అంజద్, గోవింద్ యాదవ్, తెలుగు గూడెం ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# బీఎల్ఓల పనితీరుపై పర్యవేక్షణ పెంచాలి :

దోమ నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి మే 21




దోమ: బూత్ లెవల్ అధికారుల్లో (బీఎల్ఓలు) గ్రౌండ్ లెవల్ బాధ్యతాయుత వ్యవహారం పెంచుతూ, విధులను సక్రమంగా నిర్వర్తించని వారిపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని బీఆర్ఎస్ మండల నాయకుడు కె. రాజిరెడ్డి కోరారు. గురువారం దోమ తహసీల్దార్ కార్యాలయంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంపై నిర్వహించిన రాజకీయ పార్టీల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.గ్రామాల్లో ఇంటింటి సర్వే సక్రమంగా నిర్వహించకుండా, షిఫ్టింగ్, మరణించిన వారు, డబుల్ ఓట్లు వంటి అంశాలను పరిశీలించకుండా పాత జాబితాల్లో టిక్ మార్కులు పెట్టి పంపిస్తున్నారని ఆయన ఆరోపించారు. డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాలో అభ్యంతరాలు వ్యక్తం చేసినా వాటిని పట్టించుకోని పరిస్థితులు ఉన్నాయని తెలిపారు.కింది స్థాయిలో ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందిపై మండల స్థాయి అధికారులు సరైన పర్యవేక్షణ చేయకపోవడంతో గ్రామాల్లో ఓటర్ల జాబితాల్లో అనేక తప్పులు చోటుచేసుకుంటున్నాయని అన్నారు. గ్రామాల్లో ఇళ్లు ఉన్నప్పటికీ సంబంధిత వార్డుల్లో ఓటు హక్కు వినియోగించని వారు దాదాపు పది శాతం వరకు ఉన్నారని పేర్కొన్నారు.బోగస్ ఓట్ల గుర్తింపు కోసం కేంద్ర ఎన్నికల కమిషన్ తీసుకొచ్చిన “ఎస్ఐఆర్” నిబంధనల ప్రకారం 2001-02 ఓటర్ల జాబితాలోని కుటుంబ యజమాని పేరు, చిరునామా ఆధారంగా 2021-22 జాబితాలను పరిశీలిస్తూ ఫ్యామిలీ ట్రీ ఆధారంగా బోగస్ ఓట్ల శుద్ధి చేపడుతున్న నేపథ్యంలో ఇంటి పేర్లు లేదా రిలేషన్‌షిప్ వివరాల్లో చిన్నచిన్న పొరపాట్లు ఉన్న కారణంగా నిజమైన ఓటర్లను తొలగించవద్దని రాజిరెడ్డి సూచించారు. ఈ విషయంపై తహసీల్దార్ గోవిందమ్మ స్పందిస్తూ, గ్రామాల్లో ఉన్న బోగస్, డబుల్, మరణించిన ఓటర్లను గుర్తించడంలో రాజకీయ పార్టీలు, ప్రజలు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శాంత్‌కుమార్, మాజీ వైస్ ఎంపీపీ మల్లేశం, కాంగ్రెస్ నాయకులు రాఘవేందర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, సర్పంచులు తదితరులు పాల్గొని పలు సూచనలు చేశారు.

# ముచ్చిక కుటుంబ ఓణీల వేడుకలో ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ జగదీశ్వరి సందడి!

## - చేగొండపల్లిలో ఘనంగా సాగిన సాంప్రదాయ వేడుక..

## చిన్నారులను ఆశీర్వదించిన డైరెక్టర్

పోలవరం, మే 21 (నేషనలిస్ట్ వాయిస్):

ఏలూరు జిల్లా పోలవరం మండలం చేగొండపల్లి గ్రామంలో ముచ్చిక కుటుంబం అత్యంత వైభవంగా నిర్వహించిన వారి కుమార్తెల ఓణీల (హాఫ్ శారీ) ఫంక్షన్‌లో ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముచ్చిక కుటుంబ సభ్యుల ప్రత్యేక ఆహ్వానం మేరకు విచ్చేసిన ఆమె, వేడుకలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో భాగంగా డైరెక్టర్ జగదీశ్వరి ఓణీల వేడుక జరుపుకుంటున్న చిన్నారులను ప్రత్యేకంగా కలిసి, వారిని ఆశీర్వదించి శుభాకాంక్షలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. “చిన్నారుల భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని, వారు స్వశక్తితో, స్వాలంబనతో సమాజంలో ఉన్నత స్థానాలకు ఎదగాలి“ అని ఆకాంక్షించారు.అలాగే పూర్తి సాంప్రదాయ బద్ధంగా జరిగిన ఈ వేడుకకు గ్రామ పెద్దలు, బంధువులు, స్థానికులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. స్థానిక మహిళలు జగదీశ్వరి గారికి సాంప్రదాయ పద్ధతిలో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె స్థానికులతో, మహిళలతో ఆత్మీయంగా ముచ్చటించి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. తమ గ్రామానికి, కుటుంబ వేడుకకు ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ స్వయంగా విచ్చేసి, కొంత సమయం గడపడంపై గ్రామస్తులు మరియు ముచ్చిక కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమం ముగిసిన



అనంతరం ముచ్చిక కుటుంబ సభ్యులు జగదీశ్వరి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. మొత్తానికి ఈ వేడుక గ్రామంలో ఓ పండగ వాతావరణాన్ని తలపించింది.

# రాజీవ్ గాంధీకి ఘన నివాళులు అర్పించిన ఎంపీ కడియం కావ్య

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 21 (నేషనలిస్ట్ వాయిస్ న్యూస్)

భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య హన్మకొండ డీసీసీ కార్యాలయం, ఎంజీఎం సర్కిల్, గీసుగొండ మండలం లోని కోనాయి మాకులలో ఆయన విగ్రహాల కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం గీసుగొండ మండలం కెఎంటీపీ రెసిడెన్షియల్ లేఅవుట్ గ్రామంలో రూ.58 లక్షల వ్యయంతో చేపట్టనున్న పార్క్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కడియం కావ్య మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశాన్ని ఆధునిక దిశగా తీసుకెళ్లిన దూరదృష్టి గల నాయకుడని కొనియాడారు. టెలికాం, ఐటీ రంగాలకు ఆయన బలమైన పునాది వేశారని తెలిపారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పని చేస్తోందని, బీజేపీపై విమర్శలు చేశారు.



# వరి ధాన్యం దిగుమతిలో ఆలస్యం లేకుండా చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 21**

**(నేషనలిస్ట్ వాయిస్):**

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కేటాయించిన రైస్ మిల్లులు, గోదాములకు తరలించిన దాన్యం దిగుమతి ప్రక్రియలో ఆలస్యం లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లాలోని మందమర్రి మండలం అందుగులపేటలో గల వాసవి రైస్ మిల్ ను జిల్లా పౌర సరఫరాల అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ, మందమర్రి మండల తహశీల్దార్ సతీష్ కుమార్ లతో కలిసి సందర్శించి ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేస్తుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటా యించిన ప్రకారంగా రైస్ మిల్లులకు, గోదాములకు తరలిం చాలని తెలిపారు. గోదాములకు తరలించిన ధాన్యం దిగుమతిలో ఆలస్యం లేకుండా వేగంగా పూర్తి చేయాలని, అవసరం మేరకు హమాలీల సంఖ్యను పెంపొందిం చుకోవాలని తెలిపారు. రైస్ మిల్లర్లకు నిర్దేశించిన లక్ష్యాలను త్వరగా పూర్తి చేసే విధంగా కృషి చేయాలని తెలిపారు. అనంతరం నస్పూర్ మండల కేంద్రంలో గల స్టేట్ వేర్ హౌస్ కార్పోరేషన్ గోదామును జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి, జిల్లా మేనేజర్, నస్పూర్ మండల తహశీల్దార్ సంతోష్ లతో కలిసి సందర్శించారు. కొనుగోలు కేంద్రాల నుండి తరలించిన ధాన్యాన్ని త్వరగా దిగుమతి చేసుకోవాలని, నిబంధనల ప్రకారం నిల్వ చేయాలని తెలిపారు. నిల్వ చేసిన ధాన్యాన్ని తదుపరి ఆదేశాల ప్రకారం తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం దిగుమతి ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు





**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 21 (నేషనలిస్ట్ వాయిస్):**

జిల్లాలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొనుగోలు చేసి కేటాయించబడిన గోదాములకు తరలించిన ధాన్యం దిగుమతి ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు తెలిపారు. గురువారం జిల్లాలోని జైపూర్ మండలం ఇందారం లోని వరలక్ష్మి, జయలక్ష్మి రైస్ మిల్లులు, సుముఖ గోదామును జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ, జైపూర్ మండల తహశీల్దార్ వనజా రెడ్డి లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు మాట్లాడుతూ, ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి నిబంధనల మేరకు కొనుగోలు చేయడం జరుగు తుందని, రైతుల కోసం కొనుగోలు కేంద్రాలలో త్రాగునీరు, నీడ, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. రైతుల వద్ద నుండి కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు, గోదాములకు తరలిం చడం జరుగుతుందని తెలిపారు. రైస్ మిల్లులకు, గోదాములకు తరలించబడిన ధాన్యం దిగుమతి ప్రక్రియను వేగవంతం చేయాలని, అవసరం మేరకు హమాలీల సంఖ్యను పెంచుకోవాలని తెలిపారు. జిల్లాలోని రైతులు ఇబ్బందులు పడకుండా వరి ధాన్యం కొనుగోలు, దిగుమతి ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని, కొనుగోలు చేసిన ధాన్యం రవాణా విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భూగర్భ జలాల సంరక్షణ- వర్షపు నీటిని వడిసి పట్టాలి





**అడవిదేవులపల్లి మే : 21 (నేషనలిస్ట్ వాయిస్ రిపోర్టర్ )**

జలసంచాయి జన భాగీదారి – జల శక్తి అభియాన్ కార్యక్రమం లో భాగంగా అడవిదేవులపల్లి మండలం లోని మొల్కచర్ల బంగారికుంటతండ, కొత్తనందికొండ మరియు గోన్యతండ గ్రామపంచాయతీలలో తెలంగాణ సాంస్కృతి ఆధ్వర్యంలో కళాజాత బృందాలతో అవ గాహన కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో శ్రీ ఎండి . మోసిన్ బిన్ అహ్మద్ మాట్లాడుతూ, ప్రజలందరూ నీటి సంరక్షణ భాగస్వాములు కావాలని పిలుపునిస్తూ, భూగర్భ జలాలను కాపాడుకునే బాధ్యత మనపై ఉన్నదని తెలియజేస్తూ, నీటిటి పొదుపుగా వాడుకుంటే భవిష్యతులో ఎలాంటి ప్రయోజనాలు ఉంటాయో ప్రజలకు వివరించారు అట్లాగే ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని తద్వారా ఏర్పడే ప్రయోజనల గురించి చాలా చక్కగా వివరించడం జరిగింది. అట్లాగే ఈ సందర్భంగా ఏపీవో సూర్య నాయక్ మాట్లాడుతూ చెరువుల్లో పూడికతీత, ఫారం పాడు, చెక్ డ్యామ్ల నిర్మాణం మొక్కల పెంపకాన్ని విస్తృతంగా చేపట్టి వర్షపు నీరు వృధా కాకుండా ఒడిసి పట్టాలని భూగర్భ జలాల అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో సంబంధిత గ్రామ పంచాయతీ గౌరవ సర్పంచు గార్లు శ్రీమతి పాతులోతు మాంగిని, మూడవత్ సేవ, రమావత్ జయమ్మ మరియు పాతులోతు లక్ష్మి గారలు, టి ఏ వినోద్, సంబంధిత పంచాయతీ కార్యదర్శులు రవికుమార్, బిక్షపతి, శ్రీనివాస్,గ్రామస్థులు, ఉపాధి కూలీలు, రైతులు మొదలగు వారు పాల్గొన్నారు..

# రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా దోమలో ఘన నివాళులు

**దోమ నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి మే 21**

దోమ మండల కేంద్రంలో పరిగి శాసనసభ్యులు డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి గారి ఆదేశానుసారం భారత దేశ మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పాల్గొని రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దేశ అభివృద్ధికి, ఆధునిక భారత నిర్మాణానికి రాజీవ్ గాంధీ చేసిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. యువతకు సాంకేతిక పరిజ్ఞానం, సమాచార విప్లవాన్ని అందించిన గొప్ప నాయకుడిగా ఆయనను కొనియాడారు. అనంతరం దేశ ఐక్యత, సమగ్రత కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, యువజన ప్రతినిధులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# గడ్డి లోడ్ తో వెళ్తున్న డీసీఎం దగ్ధం

**చేగుంట మే 21 ( నేషనలిస్ట్ వాయిస్ రిపోర్టర్)**

ప్రమాదవశాత్తు కరెంటు తీగలు తగిలి గడ్డి లోడుతో వెళ్తున్న డీసీఎం దగ్ధమైంది వివరాలలోకి వెళ్తే , చేగుంట మండల్ కసాన్ పల్లి గ్రామం నుండి చిన్న శంకరంపేట మండలం అగ్రహారం గ్రామానికి, గడ్డిలోడ్ తో వెళ్తున్న డీసీఎం చందాయిపేట గ్రామ మార్గమధ్యలో, కరెంటుతీగలు తగిలి పూర్తిగా కాలిపోవడం జరిగింది, విషయం తెలుసుకున్న గ్రామస్తులు రామయంపేట్ ఫైర్ ఇంజన్ కి సమాచారం ఇవ్వగా , మెదక్ ఫైర్ ఇంజన్ అధికారి కొత్తగూళ్ల వెంకటేష్ తమ సిబ్బంది తో వచ్చి మంటలు అదుపు చేశారు, విషయం తెలుసుకున్న చేగుంట తాసిల్దార్ శివప్రసాద్ తమ సిబ్బంది తో సంఘటన స్థలానికి చేరుకొని వ్యవసాయదారితో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు



# మస్జీద్ అభివృద్ధికి నిధులు మంజూరు

**చేగుంట మే 21 ( నేషనలిస్ట్ వాయిస్ రిపోర్టర్)**

చేగుంట మండలంలోని రాంపూర్ గ్రామంలో ఉన్న మస్జీద్ అభివృద్ధి కి దుబ్బాక కాంగ్రెస్ పార్టి ఇంచార్జ్ సి హెచ్ శ్రీనివాస్ రెడ్డి రూ.7లక్షల రూపాయలను మంజూరు చేయించారు.ఈ మేరకు తన నివాసంలో నిధుల మంజూరుకు సంబంధించిన ప్రొసీడింగ్ కాపీని ముస్లిం సంఘం అధ్యక్షులు సయ్యద్ సల్మాన్ గోరి, సభ్యులకు గురువారం అందజేశారు. కోరగానే మస్జీద్ అభివృద్ధి కి నిధులు మంజూరు చేయించిన సి హెచ్ శ్రీనివాస్ రెడ్డి కి, మస్జీద్ అధ్యక్షులు సల్మాన్ గోరి, సభ్యులు కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టి మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, గ్రామ సర్పంచ్ మహిపాల్, కన్యారం సర్పంచ్ శంకర్,, మాజీ సర్పంచ్ కాషాబోయిన భాస్కర్, సతీష్, మోహన్, కొలుపుల స్వామి, వార్డ్ సభ్యులు మహేష్, నవీన్, మస్జీద్ కమిటీ ఉపాధ్యక్షులు తయ్యాబ్, సభ్యులు సాజీద్, అన్వర్, ఈనా, అజీమ్, అలీమ్, వాజీద్, తహెర్ తదితరులు పాల్గొన్నారు



# పిట్లం ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు

**పిట్లం, (నేషనలిస్ట్ వాయిస్ రిపోర్టర్) మే 21**

పిట్లం కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలో నేడు భారత మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు కాంగ్రెస్ పార్టీ పిట్లం మండల అధ్యక్షులు మెగావత్ రవీందర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలు స్మరించుకున్నారు ముఖ్యంగా డిజిటల్ సాంకేతిక రంగం టెలి కమ్యూనికేషన్ రంగాల అభివృద్ధికి ఆయన చేసిన కృషి దేశ ప్రగతికి బలమైన పునాది అయిందని కొనియాడారు అలాగే యువతకు 18 సంవత్సరాలోని ఓటు హక్కు కల్పించడం ద్వారా యువశక్తికి ప్రాధాన్యత ఇచ్చిన దూరదృష్టి నాయకుడిగా రాజీవ్ గాంధీ నిలిచారని తెలిపారు చిన్నవయసులోనే ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టి దేశానికి విశేష సేవలు అందించడం యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు పార్టీ సర్పంచులు సీనియర్ నాయకులు యువజన నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ క్రియాశీల కార్యకర్తలు పాల్గొన్నారు



# రైతులకు మేలు చేసే విధంగా ఫుడ్ గ్రెయిన్స్ స్టోరేజ్ భవనం నిర్మాణం

## కారుకొండా గ్రామంలో రూ.30 లక్షలతో నిర్మించనున్న గోదాం భవనానికి ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి భూమిపూజ

**జడ్చర్ల ( నేషనలిస్ట్ వాయిస్ రిపోర్టర్ )మే 21**

నవాబ్ పేట్ మండలంలోని కారుకొండా గ్రామంలో రూ.30 లక్షల వ్యయంతో నిర్మించనున్న ఫుడ్ గ్రెయిన్స్ స్టోరేజ్ భవనానికి నేడు జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని సురక్షితంగా నిల్వ చేసేందుకు ఆధునిక వసతులతో స్టోరేజ్ భవనం నిర్మించడం జరుగుతుందని తెలిపారు. రైతులకు నిల్వ సమస్యలు లేకుండా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందన్నారు. కారుకొండా గ్రామ అభివృద్ధికి అవసరమైన ప్రతి పనిని దశలవారీగా పూర్తి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. గ్రామ ప్రజలు, రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.




# ఉపాధి హామీ పథకాన్ని కూలీలు సద్వినియోగం చేసుకోవాలి

## సర్పంచ్ దేశ్ముఖ్ చంద్ర భూపాల్ రావు

గ్రామంలో ప్రతి కుటుంబానికి అడిగిన వెంటనే పనిని కల్పించడమే ఉపాధిహామీ పథకం ముఖ్య ఉద్దేశమని, ప్రభుత్వం కల్పించిన పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని ముజాహిద్పూర్ సర్పంచ్ దేశముఖ్ చంద్ర భూపాల్ రావు అన్నారు. గురువారము కుల్కచర్ల మండల పరిధిలోని ముజాహిద్పూర్ గ్రామములో ఉపాధి హామీ పనులను నిర్వహిస్తున్న ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ చంద్ర భూపాల్ రావు మాట్లాడుతూ... కూలీలు ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ఉదయాన్నే పని ప్రదేశానికి చేరుకొని పనులను చేయాలని ఎక్కువ మోతాదులో మంచినీరు తీసుకొని నీడలో పనిచేయాలని తెలిపారు. అదేవిధంగా ఉపాధి హామీ పథకంలో జాబ్ కార్డ్ పొందిన కూలీల సంఖ్య ఎక్కువగా ఉంది, పనికి వచ్చే కూలీల సంఖ్య తక్కువగా ఉందని జాబ్ కార్డులో పేరు ఉన్న కూలీలందరూ పనిలో పాల్గొని ప్రభుత్వం కల్పించిన పని దినాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంతోష్ కుమార్, ఉపాధి హామీ క్షేత్రస్థాయి సహాయకులు, మరియు కూలీలు పాల్గొన్నారు.



# సర్పంచ్ శిక్షణ, విధులు మరియు బాధ్యతలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమం

**మహబూబ్నగర్ ( నేషనలిస్ట్ వాయిస్ జిల్లా రిపోర్టర్) మే 21**



మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి రాజీవ్ గాంధీ వర్ధంతి సంద ర్భంగా రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ ఆధ్వర్యం లో తెలంగాణ సర్పంచ్ శక్తి సంఘం కార్యక్రమాన్ని ప్రారం భించారు. ఈ కార్యక్రమంలో నూత నంగా ఎన్నికైన సర్పంచ్‌లకు కాంగ్రెస్ సిద్ధాంతాలకు అను గుణంగా శిక్షణ ఇవ్వడంతో పాటు ఎంజీ రంగా , సర్పంచ్ విధులు మరియు బాధ్యతలు పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐసీసీ కార్యదర్శి ఇన్‌చార్జ్ సచిన్ సావంత్ హాజర య్యారు. అర్ జి పి అర్ ఎస్,కార్యదర్శి సుభాష్ యక్కర, అర్ జి పి అర్ ఎస్,రాష్ట్ర చైర్మన్, జాతీయ ట్రైనర్ సుశీల్ తదితరులు పాల్గొన్నారు.




# ఉద్యోగులు సమయపాలన పాటించాలి

## -కలెక్టర్ అంకిత్ సూచన -ఐడీఓసీలోని వివిధ శాఖలను ఆకస్మికంగా తనిఖీ

**భద్రాద్రి కొత్తగూడెం, మే21(నేషనలిస్ట్ వాయిస్):**

ఉద్యోగులు సమయపాలన పాటించాలని కలెక్టర్ అంకిత్ సూచించారు. ఐడీఓసీ కార్యాలయంలోని వివిధ శాఖల కార్యాలయాలను జిల్లా కలెక్టర్ అంకిత్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో సమయపాలన క్రమశిక్షణ ప్రజలకు అందించే సేవలపై ప్రత్యేక దృష్టి సారించిన కలెక్టర్ జిల్లా విద్యాశాఖ ఎస్సీ సంక్షేమ శాఖ పౌర సరఫరాల శాఖ కార్మిక శాఖ ఉపాధి కల్పన శాఖ వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యాలయాల్లో సిబ్బంది హాజరు విధుల నిర్వహణ ప్రజలకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. తనిఖీల సందర్భంగా కలెక్టర్ ప్రతి కార్యాలయంలోని సీట్ల వద్దకు వెళ్లి అక్కడ విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఖాళీగా ఉన్న సీట్లను పరిశీలించి సంబంధిత ఉద్యోగులు ఇప్పటివరకు ఎందుకు విధులకు హాజరుకాలేదని అధికారులను ప్రశ్నించారు. సరైన కారణాలు తెలియజేయకుండా ఆలస్యంగా వస్తున్న సిబ్బందిపై అసంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్ ఇటువంటి వారిపై చర్యలు తీసుకోవాలని ఈరోజు జీతంలో కోత విధించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సిబ్బంది హాజరు రిజిస్టర్లను పరిశీలించిన కలెక్టర్ ప్రతి ఉద్యోగి ఉదయం 10:30 గంటలలోపు తప్పనిసరిగా కార్యాలయాలకు హాజరు కావాలని స్పష్టం చేశారు. విధులకు హాజరైన ప్రతి ఉద్యోగి హాజరు రిజిస్టర్‌లో తప్పనిసరిగా సంతకం చేయాలని సూచించారు. నిర్ణీత సమయానికి కార్యాలయాలకు రాకపోవడం లేదా హాజరు రిజిస్టర్‌లో సంతకం చేయని వారిని గైర్హాజరుగా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ కార్యాలయాలకు వస్తారని ఉద్యోగుల నిర్లక్ష్యం వల్ల ప్రజలు ఇబ్బందులు పడకూడదని అన్నారు. ప్రతి



శాఖలో అధికారులు ఉద్యోగులు బాధ్యతాయుతంగా పనిచేసి ప్రజలకు త్వరితగతిన సేవలు అందించాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో సమయపాలన క్రమశిక్షణ పారదర్శకత పెంపొందించేందుకు ఇటువంటి ఆకస్మిక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట కలెక్టరేట్ ఏవో అనంత రామకృష్ణ, సంబంధిత శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులను మోసం చేస్తున్న ప్రభుత్వం

**భద్రాద్రి కొత్తగూడెం, మే21 (నేషనలిస్ట్ వాయిస్):**

సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులను మరొసారి రాష్ట్ర ప్రభుత్వం మోసం చేసిందని ప్రభుత్వంపై పోరాటానికి సిద్ధం కావాలని బిఎంఎస్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ఇనపనూరి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. గురువారం బంగ్లాస్ నందు ఉపాధ్యక్షురాలు దొడ్డి నిర్మల అధ్యక్షతన జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఇనపనూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు ఇచ్చిన వాగ్దానాన్ని నిలుపుకోవాలని డిమాండ్ చేశారు.18 రోజుల సమ్మె సందర్భంగా ఒప్పందంలోని అంశాలను అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్యం విడనాడాలని తక్షణమే సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో సింగరేణిలో ఉన్న అన్ని కాంట్రాక్ట్ కార్మిక సంఘాలను కలుపుకొని పోరాటాలకు సిద్ధం కావాలని బి.ఎం.ఎస్ పిలుపునిస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు దాటిపోయినప్పటికీ కనీస వేతనాలను జీవోలను రివైజ్ చేయలేదని దీనివల్ల కాంట్రాక్ట్ కార్మికులు అరకొర వేతనాలతో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే కనీస వేతనాలు జీవోలను రివైజ్ చేయాలని, జీవో నెంబర్ 22 ప్రకారం సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. గతంలో 18 రోజుల సమ్మె సందర్భంగా చట్టబద్ధంగా అయిన ఒప్పందంలోని పెండింగ్ అంశాలను సింగరేణి యాజమాన్యం పరిష్కారానికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. తక్షణమే ఇఎస్ఐ ఖాతాలలో డబ్బులను చెల్లించి కాంట్రాక్ట్ కార్మికులందరికీ ఈఎస్ఐ కార్డులను ఇవ్వాలని, సీఎంపీఫ్ పాస్బుక్కులను అప్డేట్ చేసి




కాంట్రాక్ట్ కార్మికులందరికీ అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు దొడ్డి నిర్మల, ఎడ్ల రాకేష్, గుర్రం సృజన్, పిట్టల రాజశేఖర్, మంద అజయ్, భాగ్యలక్ష్మి, మాధురి, మానస, శేష సాయి, తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే చట్టపరమైన చర్యలు

## మంచిర్యాల ఏసీపీ ఆర్ ప్రకాష్

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 21 (నేషనలిస్ట్ వాయిస్):**

రైతులకు నకిలీ విత్తనాలు, ఎరువులు అందజేస్తే, వాటిని విక్రయించిన డీలర్లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మంచిర్యాల ఏసీపీ ఆర్ ప్రకాష్ తెలిపారు. మంచిర్యాల డివిజన్ పరిధిలోని విత్తనాలు, ఎరువుల డీలర్లకు గురువారం గుడిపేట గ్రామంలోని రైతు వేదికలో నకిలీ విత్తనాల నియంత్రణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీలర్లు ఏ విధంగా బాధ్యత వహించాలి, నిబంధనలు ఉల్లంఘిస్తే ఎలాంటి చట్టపరమైన ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందనే అంశాలపై పోలీసు, వ్యవసాయ శాఖల సమన్వయంతో అవగాహన కల్పించారు. అంతేకాకుండా నకిలీ విత్తనాలు విక్రయించిన డీలర్లతో పాటు తయారీ కంపెనీలపై కూడా కఠిన చర్యలు తీసుకునేలా ఉన్న చట్టాల గురించి వివరించారు. ఈ సందర్భంగా మంచిర్యాల ఏసీపీ ఆర్ ప్రకాష్ మాట్లాడుతూ, డీలర్లు తమ షాపులకు సంబంధించిన లైసెన్సులు తప్పనిసరిగా కలిగి ఉండాలని తెలిపారు. షాపులో ఉన్న స్టాక్‌ను రోజువారీగా నమోదు చేయడంతో పాటు విత్తనాలు, పురుగుల మందులు, ఎరువులకు సంబంధించిన స్టాక్ రిజిస్టర్, బిల్లు బుక్ తప్పనిసరిగా నిర్వహించాలని సూచించారు. రైతులకు ఇచ్చే ప్రతి బిల్లుపై రైతు సంతకం తప్పనిసరిగా తీసుకోవాలని, ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు విక్రయించరాదని తెలిపారు. ఫర్టిలైజర్లు, పెస్టిసైడ్స్‌కు సంబం ధించిన ఫారమ్‌లు, పీసీలు లైసెన్సులో తప్పనిసరిగా నమోదు చేయించు కోవాలని సూచించారు. విత్తనాలకు సంబంధించిన సోర్స్ సర్టిఫికెట్లు అందుబాటులో ఉంచాలని, షాపులో ఉన్న సరుకు, స్టాక్ రిజిస్టర్ మధ్య ఎలాంటి తేడాలు లేకుండా చూసుకోవాలని తెలిపారు. గడువు ముగిసిన విత్తనాలు, ఎరువులు విక్రయించరాదని హెచ్చరించారు. ప్రతి స్టాక్ రిజిస్టర్, బిల్లు బుక్‌పై మండల వ్యవసాయ అధికారి చేత



అటెస్టేషన్ చేయించుకోవాలని, ప్రతి 15 రోజులకు ఒకసారి స్టాక్ రిపోర్టును మండల వ్యవసాయ అధికారి కార్యాలయానికి పంపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ రమణమూర్తి, హాజీపూర్ ఎస్సై కిరణ్ కుమార్, లక్షెట్టిపేట ఎస్సై సురేష్ కుమార్, జన్నారం ఎస్సై ఉదయ్ కిరణ్, వ్యవసాయ శాఖ అధికారులు, డీలర్లు పాల్గొన్నారు.

# ఎండల తీవ్రతపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి:

## ఎంపీడీవో సిహెచ్ శ్రీనివాస బాబు

**పోలవరం, మే 21 (నేషనలిస్ట్ వాయిస్):**

ప్రస్తుత వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఏలూరు జిల్లా పోలవరం మండల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, తగిన జాగ్రత్తలు పాటించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సిహెచ్ శ్రీనివాస బాబు సూచించారు. పెరుగుతున్న ఉష్ణోగ్రతల పట్ల ప్రజలు నిర్లక్ష్యంగా ఉండకూడదని ఆయన హెచ్చరించారు. మధ్యాహ్నం వేళల్లో బయటకు రావద్దు, తీవ్రమైన ఎండల కారణంగా ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 4 గంటల వరకు అత్యవసరమైతే తప్ప ప్రజలెవరూ బయటకు రాకూడదని ఎంపీడీవో స్పష్టం చేశారు. ముఖ్యంగా వృద్ధులు, పిల్లలు, గర్భిణీలు ఈ సమయంలో ఇళ్లలోనే ఉండటం సురక్షితమన్నారు. ఎండల బారిన పడకుండా ఉండటానికి తాగునీరు, మజ్జిగ, కొబ్బరి నీరు, నిమ్మరసం వంటి ద్రవ పదార్థాలను ఎక్కువగా తీసుకోవాలని ఆయన కోరారు. ఒకవేళ ఎవరికైనా వడదెబ్బ (హీట్‌స్ట్రోక్) లక్షణాలు కనిపిస్తే, ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే సమీపంలోని వైద్యులను సంప్రదించి చికిత్స చేయించుకోవాలని పేర్కొన్నారు.అలాగే వేసవి నేపథ్యంలో మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, అభివృద్ధి అధికారులకు ఎంపీడీవో పలు కీలక ఆదేశాలు జారీ చేస్తూ బస్ స్టాండ్‌లు, మార్కెట్లు, ఆసుపత్రులు, పాఠశాలలు మరియు ఇతర రద్దీ ప్రాంతాలలో ప్రజలకు ఇబ్బంది కలగకుండా తగినంత తాగునీటి సౌకర్యం కల్పించాలి. అవసరమైన చోట్ల చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని అన్నారు అంతేకాకుండా ఎండ తీవ్రత నుంచి ప్రయాణికులు, ప్రజలు తలదాచుకోవడానికి శీతలీకరణ షెల్టర్లు మరియు నీడ ఏర్పాట్లు చేయాలి.మండలంలో నీటి ఎద్దడి ఎక్కువగా ఉన్న నివాస ప్రాంతాలను గుర్తించి, వాటిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. అవసరమైన ప్రాంతాలకు వాటర్ ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు.అలాగే ప్రజలందరూ సమన్వయంతో వ్యవహరించి, అధికారుల సూచనలు పాటిస్తూ వేసవి తాపం నుండి తమను తాము కాపాడుకోవాలని ఎంపీడీవో శ్రీనివాస బాబు పిలుపునిచ్చారు.

# పర్యాటక ప్రాంతాలను విస్తృతంగా ప్రచారం చేయాలి

## -జిల్లా కలెక్టర్ అంకిత్ -పర్యాటక వారోత్సవాల్లో భాగంగా గోడపత్రిక ఆవిష్కరణ

**భద్రాద్రి కొత్తగూడెం, మే21(నేషనలిస్ట్ వాయిస్):**

పర్యాటక ప్రాంతాలను విస్తృతంగా ప్రచారం చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న పర్యాటక వారోత్సవాల సందర్భంగా జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ అంకిత్ గురువారం ఐడిఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లు, పర్యాటక శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సహజ సిద్ధమైన అటవీ ప్రాంతాలు జలాశయాలు ఆధ్యాత్మిక క్షేత్రాలు పర్యావరణ పర్యాటక ప్రాంతాలు విస్తారంగా ఉన్నాయని తెలిపారు. జిల్లాలోని ప్రముఖ పర్యాటక ప్రాంతాలైన కిన్నెరసాని, భద్రాచలం దేవస్థానం, తుమ్మలచెరువు, బెంగాలపాడు, పర్ణశాల తదితర ప్రాంతాలను సోషల్ మీడియా వేదికల ద్వారా దేశవ్యాప్తంగా ప్రజలకు చేరవేయాల్సిన అవసరం ఉందన్నారు. సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లు తమ వీడియోలు ఫొటోలు ప్రత్యేక కథనాల ద్వారా పర్యాటక ప్రాంతాల విశిష్టతను ప్రజలకు తెలియజేయాలని సూచించారు. జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధి ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని చిన్న వ్యాపారులు హస్తకళాకారులు గిరిజన ఉత్పత్తుల విక్రేతలకు ఆదాయం పెరిగే అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని పర్యాటక ప్రదేశాల సహజ సౌందర్యం ఆధ్యాత్మిక ప్రాధాన్యత చారిత్రక విశేషాలను ఆకర్షణీయంగా ప్రజలకు చేరవేస్తే మరింత మంది పర్యాటకులు జిల్లాకు వచ్చే అవకాశముందని తెలిపారు. సోషల్ మీడియా ద్వారా పర్యాటక ప్రాంతాల ప్రచారం వేగంగా విస్తరిస్తోందని యువత ఎక్కువగా డిజిటల్ వేదికలను వినియోగిస్తున్న నేపథ్యంలో ఇన్ఫ్లుయెన్సర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. పర్యాటక ప్రాంతాల్లో పరిశుభ్రత పరిరక్షణ ప్రకృతి సంరక్షణ స్థానిక



సంప్రదాయాలకు గౌరవం కల్పించేలా ప్రచారం చేయాలని తెలిపారు. జిల్లాలోని ప్రతి పర్యాటక ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావడంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం పర్యాటక వారోత్సవాల్లో భాగంగా జిల్లాలోని పర్యాటక ప్రాంతాల విశేషాలు చారిత్రక ప్రాధాన్యత సందర్శనీయ స్థలాల వివరాలతో రూపొందించిన గోడపత్రికను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పర్యటక శాఖ, జిల్లా క్రీడా శాఖ అధికారి పరందామరెడ్డి , వివిధ సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు నగదు చెల్లింపులు సకాలంలో పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 21 (నేషనలిస్ట్ వాయిస్):**

రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం కొనుగోలు చేస్తున్న ధాన్యానికి సంబంధించి ఆయా రైతుల ఖాతాలలో నగదు చెల్లింపులు సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా పౌరసరఫరాల శాఖ కార్యాలయాన్ని కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీకళ లతో కలిసి సందర్శించి రైతులకు చేస్తున్న నగదు చెల్లింపు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రభుత్వం రైతు సంక్షేమంలో భాగంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని రైతుల వద్ద నుండి కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లిస్తుందని, ఈ క్రమంలో ధాన్యం విక్రయించిన రైతుల ఖాతాలను నగదు చెల్లింపులు సకాలంలో పూర్తి చేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతుల వివరాలు రిజిస్టర్లలో స్పష్టంగా నమోదు చేయడంతో పాటు ట్యాబ్ లలో నమోదు చేయాలని, ఆ దిశగా పౌరసరఫరాల శాఖ అధికారులు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ కార్మికుల సంఖ్యను పెంచాలి

## -పనిస్థలాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలి- జిల్లా కలెక్టర్ అంకిత్

**భద్రాద్రి కొత్తగూడెం, మే21(నేషనలిస్ట్ వాయిస్):**

ఉపాధి హామీ పనులకు హాజరయ్యే కార్మికుల సంఖ్యను పెంచాలని పని ప్రదేశాలలో అన్ని సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. లక్ష్మీదేవిపల్లి మండలం హేమచంద్రపురం గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద కొనసాగుతున్న ఏంఐ ట్యాంక్ పనులను జిల్లా కలెక్టర్ అంకిత్ గురువారం పరిశీలించారు. గ్రామ శివారులో కొనసాగుతున్న ఉపాధి హామీ పనుల వద్దకు వెళ్లిన కలెక్టర్ అక్కడ పనిచేస్తున్న కార్మికులతో మాట్లాడి వారికి వేతనాలు సకాలంలో అందుతున్నాయా పనుల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు ఉన్నాయా అనే అంశాలను అడిగి తెలుసుకున్నారు. కార్మికులకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు పూర్తి స్థాయిలో అందేలా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. ప్రస్తుతం ఎండ తీవ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో పనిస్థలాల్లో కార్మికులకు తాగునీరు నీడ కోసం టెంట్లు ప్రథమ చికిత్స పెట్టెలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పని సమయంలో ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని కార్మికుల ఆరోగ్య రక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఆక్టివ్ జాబ్ కార్డుల వివరాలను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో మొత్తం 300 జాబ్ కార్డులు ఉండగా ప్రస్తుతం 146 మంది మాత్రమే పనులకు హాజరవుతున్నారని అధికారులు వివరించారు. దీనిపై స్పందించిన కలెక్టర్ ఉపాధి హామీ పనులపై గ్రామస్థులకు మరింత అవగాహన కల్పించి అర్హులైన ప్రతి కుటుంబం నుంచి ఎక్కువ మంది పనులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉపాధి హామీ పనులకు హాజరయ్యే కార్మికుల సంఖ్యను పెంచి గ్రామీణ కుటుంబాలకు ఉపాధి అవకాశాలు మరింత విస్తరించేలా చూడాలని ఆదేశించారు. అనంతరం కలెక్టర్ మాస్టర్ కార్డులు పరిశీలించి ఒక కుటుంబం నుంచి ఎంతమంది పనులకు వస్తున్నారు. పని దినాలు సక్రమంగా నమోదవుతున్నాయా అనే అంశాలపై అధికారులను ప్రశ్నించి వివరాలు



తెలుసుకున్నారు. పనుల నిర్వహణలో పారదర్శకత పాటించాలని ప్రతి కార్మికుడి హాజరు వివరాలు ఖచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. ఉపాధి హామీ నిధులతో చేపడుతున్న పనులు గ్రామాభివృద్ధికి ఉపయోగపడేలా ఉండాలని నీటి వనరుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షణ నిర్వహిస్తూ పనులను సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట సర్పంచ్ కంగాల అంజలి, డిఆర్డిఓ విద్యాచందన, తాసిల్దార్ శిరీష, పంచాయతీ సెక్రటరీ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**(కుల్కచర్ల : నేషనలిస్ట్ వాయిస్ : మే : 22)**

వరి కొనుగోలు కేంద్రాలను రైతుల సద్వినియోగం చేసుకోవాలని పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య,కుల్కచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్, డిసిసి ఉపాధ్యక్షులు బొల్సని భీమ్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గోపాల్ నాయక్ అన్నారు. గురువారము కులకచర్ల మండల పరిధిలోని పీరంపల్లి గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక సర్పంచ్ గడ్డం వెంకటయ్య మరియు స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతాంగ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తుందన్నారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం వారు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తున్నామన్నారు. ధాన్యాన్ని విక్రయించడంలో రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో గొల్ల సత్యనారాయణ, ఉపసర్పంచ్ శాంతం మొగులయ్య, నాయకులు గొల్ల రమేష్, కామన్ పల్లి వెంకటయ్య, యాదయ్య, ఏఎంసీ డైరెక్టర్ భరత్ రెడ్డి, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# వ్యవసాయ మార్కెట్‌ను తనిఖీ చేసిన కలెక్టర్

**భద్రాద్రి కొత్తగూడెం,మే21(నేషనలిస్ట్ వాయిస్):**

లక్ష్మీదేవిపల్లి మండలంలో ఉన్న కొత్తగూడెం వ్యవసాయ కమిటీ మార్కెట్‌ను జిల్లా కలెక్టర్ అంకిత్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మార్కెట్ యార్డులో కొనసాగుతున్న మొక్కజొన్న కొనుగోలు నిల్వలు అన్‌లోడింగ్ ప్రక్రియలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. వివిధ మండలాల నుంచి రైతులు మొక్కజొన్నతో మార్కెట్ యార్డుకు తీసుకొచ్చిన ట్రాక్టర్లు లారీల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా వేగవంతంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కమిటీ గోడౌన్లలో అందుబాటులో ఉన్న నిల్వ సామర్థ్యం గోడౌన్ల వినియోగం రవాణా ఏర్పాట్లు హమాలీల అందుబాటు తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం వ్యవసాయ కమిటీ మార్కెట్‌లో సుమారు 2500 మెట్రిక్ టన్నుల గోడౌన్ సామర్థ్యం అందుబాటులో ఉందని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. సుజాతనగర్, లక్ష్మీదేవిపల్లి, గుండాల మండలాలకు చెందిన మొక్కజొన్నను ఈ మార్కెట్‌కు మ్యాపింగ్ చేసినట్లు తెలిపారు.మార్కెట్ యార్డులో మొక్కజొన్న బస్తాల అన్‌లోడింగ్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్ వివిధ మండలాల నుంచి వచ్చిన ట్రాక్టర్లు లారీల అన్‌లోడింగ్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులు ఎక్కువసేపు నిరీక్షించాల్సిన పరిస్థితి లేకుండా అవసరమైన హమాలీలు యంత్ర సామగ్రి అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రస్తుతం సుమారు 110 మంది హమాలీలు విధుల్లో ఉన్నట్లు అధికారులు కలెక్టర్‌కు తెలిపారు. అవసరమైతే అదనపు హమాలీలను ఏర్పాటు చేసి కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.మొక్కజొన్న బస్తాల తూకం నిల్వ రవాణా ప్రక్రిదియలను సమన్వయంతో నిర్వహించాలని గోడౌన్లలో నిల్వలను శాస్త్రీయ



పద్ధతుల్లో భద్రపరచాలని అధికారులకు సూచించారు. మార్కెట్ యార్డులో రైతులకు తాగునీరు నీడ ఇతర మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీలో తాసిల్దార్ శిరీష, వ్యవసాయ, మార్కెట్ శాఖ అధికారులు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో ఇంటర్మీడియట్ ప్రవేశాలు ప్రారంభం

**అడవిదేవులపల్లి మే : 21 (నేషనలిస్ట్ వాయిస్ రిపోర్టర్ )**



అడవిదేవుల పల్లి మండల కేంద్రం లోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం జూనియర్ కాలేజీలో 2026-27 విద్యా సంవత్సరం 6వ తరగతి, 11వ తరగతి ఇంటర్మీ డియట్ లో ప్రవేశాలు ప్రారం భమైనట్లు ఎస్ఓ ఎస్.నాగలక్ష్మి ఒక ప్రకట నలో తెలిపారు.ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యా ర్థినుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసేలా తమ విద్యాల యంలో అన్ని వసతులతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తున్నామని పేర్కొన్నారు.6వ తరగతి మొత్తం 40 సీట్లు అందుబాటులో ఉన్నాయి.11వ తరగతి ఇంటర్మీడియట్ కంప్యూటర్ సైన్స్ కోర్సు నందు 40 సీట్లు ఉన్నాయన్నారు. సబ్జెక్టుల వారీగా అర్హులైన, ప్రతిభావంతులైన ఉపాధ్యాయ లెక్చరర్ బృందం ద్వారా బోధన, విద్యార్థి నులకు ఉచితంగా టెక్స్ బుక్స్,నోట్ బుక్స్, యూని ఫామ్స్ అందజేస్తామన్నారు. విద్యాబోధనతో పాటు కంప్యూటర్ శిక్షణ, విద్యార్థి నుల ఆత్మరక్షణ కొరకు ప్రత్యేకంగా కరాటే శిక్షణ ఇవ్వబడుతుంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రోజూ మెనూ పాటిస్తూ నాణ్యమైన,పౌష్టిక ఆహారం అందించ బడుతుంది. అర్హులైన ఆసక్తి గల విద్యార్థినుల తల్లిదండ్రులు ఈ సువర్ణ అవకాశాన్ని సద్విని యోగం చేసుకొని,మీ పిల్లలను మా పాఠశాల కళాశాలలో చేర్పించి,వారి ఉజ్వల భవిష్యత్తుకు తోడ్పడాలని ఎస్ ఓ నాగలక్ష్మి కోరారు.మరిన్ని వివరాలు అడ్మి షన్స్ వరకు అడవిదేవులపల్లి కేజీబీవీ విద్యాలయాన్ని సంప్రదించాలని కోరారు.

# బండి అదుపుతప్పి వ్యక్తికి తీవ్ర గాయాలు

**చేగుంట మే 21 ( నేషనలిస్ట్ వాయిస్ )**



లిబండి అదుపు తప్పి వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన చేగుంట మండలం చందాయిపేట గ్రామం లో చోటు చేసుకుంది, గ్రామానికి చెందిన కటికే లాలు (30) మక్కరాజ్ పేట్ నుండి చందాయిపేట్ తన చేతక్ (బండి)పై వస్తు, మార్గమధ్యలో బండి అదుపు తప్పి కింద పడి తలకు తీవ్ర గాయాలు కావడం తో విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు 108 అంబులెన్సు లో తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తర్లించారు, అక్కడి నుండి మేరుగైన వైద్యం కోసం గాంధీ ఆసుపత్రికి తర్లించారు.

# నిరుపేద కుటుంబాలకు ఆపత్కాలంలో అండగా ఉంటాం

## మాజీ సర్పంచ్ గండి లక్ష్మణ్ ముదిరాజ్

**(కుల్కచర్ల : నేషనలిస్ట్ వాయిస్ : మే : 22)**



నిరుపేద కుటుంబాలకు ఆపత్కాలంలో అండగా ఉంటామని చాపల గూడెం మాజీ సర్పంచ్ గండి లక్ష్మణ్ ముదిరాజ్ అన్నారు. గురువారం కుల్కచర్ల మండల పరిధిలోని చాపల గూడెం గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన గుంటి బిచ్చయ్య ముదిరాజ్ అకస్మాత్తుగా మృతి చెందిన విషయం తెలుసుకొని గ్రామ ముదిరాజ్ సంఘం సభ్యులు వారి నివాసానికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించి అంత్యక్రియల నిమిత్తం ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సభ్యులు మత్స్య సహకార సంఘం సభ్యులు పేర్కొంపల్లి మొగులయ్య ముదిరాజ్, గండి సిద్దయ్య ముదిరాజ్, సంఘ అధ్యక్షులు చిక్కుల రాములు ముదిరాజ్, మరియు ముదిరాజ్ సంఘ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# ప్లేఆఫ్స్ రేసులో రాజస్థాన్ రాయల్స్

ఐపీఎల్ 2026 ప్లేఆఫ్స్ రేసు రసవత్తరంగా సాగుతున్న సమయంలో రాజస్థాన్ రాయల్స్ ముందడుగు వేసింది. రేసులో కొనసాగాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో రాజస్థాన్ అద్భుతంగా ఆడి లక్నో సూపర్ జియాంట్స్‌ను చిత్తు చేసింది. ఈ విజయంతో ప్లేఆఫ్స్ రేసులో ఇంకా తానున్నానని రాజస్థాన్ ప్రకటించగా.. 9వ ఓటమితో లక్నో పాయింట్ల పట్టికలో తన అట్టడుగు స్థానాన్ని మరింత పటిష్టం చేసుకుంది. వైభవ్ సూర్యవంశీ భారీ ఇన్నింగ్స్‌తో రాజస్థాన్ మ్యాచ్‌ను సొంతం చేసుకుంది.లక్నో విధించిన 221 లక్ష్యాన్ని 7 వికెట్ల తేడాతో రాజస్థాన్ రాయల్స్ ఛేదించింది. బాల క్రికెటర్ వైభవ్ సూర్యవంశీ మరోసారి భారీ స్కోర్ నమోదు చేశాడు. అర్ధ సెంచరీ వరకు నిలకడగా ఆడి అనంతరం రెచ్చిపోయాడు. బ్యాట్‌తో బీభత్సం సృష్టించి 38 బంతుల్లో 93 పరుగులు చేశాడు. ఏడు ఫోర్లు కొట్టగా.. పది సిక్సర్లతో గ్రౌండ్‌లో ప్రేక్షకులకు పసందైన విందు అందించాడు. ఎక్కడా కూడా తగ్గకుండా ఆడుతూ జట్టు విజయానికి మార్గం వేశాడు. సెంచరీ పూర్తి చేసి ఆటను ముగిస్తాడనుకుంటే కుదరలేదు. కెప్టెన్ యశస్వి జైస్వాల్ 23 బంతుల్లో 43 పరుగులు చేసి సత్తా చాటగా.. ధ్రువ్ జురేల్ మరో అద్భుత ప్రదర్శన చేసి అర్ధ సెంచరీ పూర్తి చేశాడు. 38 బంతుల్లో 53 పరుగులు చేసి మూడు ఫోర్లు, మూడు సిక్సర్లు బాదాడు. ప్రిటోరియస్ (7), డొనవన్ ఫెరెరా (16) విజయానికి కావాల్సిన పరుగులు చేశారు. ప్రత్యర్థి ప్లేఆఫ్స్ కలను దెబ్బతీసేందుకు లక్నో సూపర్ జియాంట్స్ బౌలర్లు ఏమాత్రం శ్రమించలేదు.






# ఐపీఎల్ రికార్డులను బద్దలు కొట్టిన వైభవ్ సూర్యవంశీ

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 సీజన్ లో రాజస్థాన్ రాయల్స్ టీనేజ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ తన రికార్డుల పరంపరను కొనసాగిస్తున్నాడు. జైపూర్‌లో లక్నో సూపర్ జెయింట్స్ విధించిన 221 పరుగుల భారీ టార్గెట్‌ను ఛేదించే క్రమంలో సూర్యవంశీ కేవలం 38 బంతుల్లోనే 93 పరుగులతో విరుచుకుపడ్డాడు. ఈ క్రమంలోనే ఒక ఐపీఎల్ సీజన్ లో 500 పరుగుల మార్కును అందుకున్న అత్యంత పిన్న వయస్కుడిగా రికార్డు సృష్టించాడు. ఇంతకుముందు 2018 లో ఢిల్లీ డెర్‌డెవిల్స్ తరఫున 20 ఏళ్ల వయసులో ఈ ఘనత సాధించిన రిషభ్ పంత్ రికార్డును ఈ యువ ఆటగాడు అధిగమించాడు. ప్రస్తుత ఎడిషన్‌లో కనీసం 500 కంటే ఎక్కువ పరుగులు చేసిన బ్యాటర్లలో 236.3 అత్యధిక స్ట్రైక్ రేట్‌తో సూర్యవంశీ మొదటి స్థానంలో నిలిచాడు. ఈ ఇన్నింగ్స్ ద్వారా ఒకే ఐపీఎల్ సీజన్ లో 50 సిక్సర్లు బాదిన మొట్టమొదటి భారతీయ బ్యాటర్‌గా వైభవ్ సూర్యవంశీ సరికొత్త చరిత్ర సృష్టించాడు. ప్రస్తుతం ఈ 2026 సీజన్ లో ఆయన ఖాతాలో మొత్తం 53 సిక్సర్లు ఉన్నాయి. ఒకే ఇన్నింగ్స్‌లో 10 లేదా అంతకంటే ఎక్కువ సిక్సర్లు రెండుసార్లు కొట్టిన రేర్ రికార్డును కూడా ఆయన దక్కించుకున్నాడు. తాజా డేటా ప్రకారం, పవర్‌ప్లేలో అత్యధిక సిక్సర్లు (60 సిక్సర్లు) కొట్టిన జట్టుగా రాజస్థాన్ రాయల్స్ సరికొత్త ఐపీఎల్ రికార్డు నెలకొల్పింది. ఇందులో సూర్యవంశీ ఒక్కడే 37 సిక్సర్లు బాదగా, యశస్వి జైస్వాల్ 12, మిగిలిన టీమ్ సభ్యులు 11 సిక్సర్లు కాంట్రిబ్యూట్ చేశారు.భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన రాజస్థాన్ రాయల్స్ జట్టుకు వైభవ్ సూర్యవంశీ (93 పరుగులు, 10 సిక్సర్లు, 7 ఫోర్లు) బ్లిస్టరింగ్ స్టార్ట్ ఇచ్చాడు.

# హార్దిక్ పాండ్యాకు షాక్ ఇచ్చిన బీసీసీఐ..

ఐపీఎల్ 2026 సీజన్‌లో ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యాకు గట్టి షాక్ తగిలింది. కోల్‌కతా నైట్ రైడర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో నిబంధనలను ఉల్లంఘించినందుకు గానూ భారత క్రికెట్ నియంత్రణ మండలి ఆయనపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంది. ఈ మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ 4 వికెట్ల తేడాతో ఓటమి చవిచూడటమే కాకుండా, కెప్టెన్ కూడా జరిమానా బారిన పడటంతో ముంబై జట్టుకు కోలుకోలేని దెబ్బ తగిలింది. బుధవారం రాత్రి కోల్‌కతాలోని ప్రసిద్ధ ఈడెన్ గార్డెన్స్ మైదానంలో కోల్‌కతా నైట్ రైడర్స్ , ముంబై ఇండియన్స్ జట్ల మధ్య ఉత్కంఠభరిత పోరు జరిగింది. ఈ మ్యాచ్‌లో హార్దిక్ పాండ్యా మైదానంలో ప్రవర్తించిన తీరుపై బీసీసీఐ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆటగాళ్లు, సిబ్బంది కోసం రూపొందించిన ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిని పాండ్యా ఉల్లంఘించినట్లు మ్యాచ్ రెఫరీ నిర్ధారించారు. వెన్నునొప్పి కారణంగా గత మూడు మ్యాచ్‌లకు దూరమైన హార్దిక్ పాండ్యా, ఈ మ్యాచ్‌తోనే మళ్లీ మైదానంలోకి అడుగుపెట్టాడు. అయితే, పునరాగమనం చేసిన మొదటి మ్యాచ్‌లోనే ఆయన వివాదంలో చిక్కుకున్నాడు. ఐపీఎల్ కోడ్ ఆఫ్ కాండక్ట్‌లోని ఆర్టికల్ 2.2 ప్రకారం.. “మ్యాచ్ జరుగుతున్న సమయంలో క్రికెట్ కిట్ లేదా దుస్తులు, మైదానంలోని పరికరాలు (వికెట్లు, బెయిల్స్ మొదలైనవి) లేదా స్టేడియంకు సంబంధించిన వస్తువులను దుర్వినియోగం చేయడం లేదా వాటిపై కోపం ప్రదర్శించడం” తీవ్రమైన నేరం. హార్దిక్ పాండ్యా ఈ నిబంధననే ఉల్లంఘించినట్లు తేలింది.కోల్‌కతా నైట్ రైడర్స్ ఇన్నింగ్స్ జరుగుతున్న సమయంలో, 10వ ఓవర్ నాల్గవ బంతి వేసిన తర్వాత ఈ ఘటన చోటుచేసుకుంది. ఆ సమయంలో బౌలింగ్ చేస్తున్న హార్దిక్ పాండ్యా, బంతి వేసి తిరిగి తన రన్-అప్ మార్క్ వైపు వెళ్తున్న క్రమంలో తీవ్ర అసహనానికి గురయ్యాడు. కోపంతో గట్టిగా వికెట్లపై ఉన్న బెయిల్స్‌ను చేత్తో కిందకు పడేసాడు. ఆయన ప్రదర్శించిన ఈ దూకుడు ప్రవర్తన అటు అంపైర్లతో పాటు మ్యాచ్ అధికారుల దృష్టికి వెళ్లింది. మైదానంలో హార్దిక్ పాండ్యా అంతలా అసహనానికి లోనవడానికి ముంబై ఫీల్డర్ల నిర్లక్ష్యమే కారణమని స్పష్టమవుతోంది. ఆ ఓవర్‌కు ముందే.. పాండ్యా వేసిన బంతికి కేకేఆర్ బ్యాటర్ రోవ్‌మన్ పావెల్ ఇచ్చిన సులువైన క్యాచ్‌ను ముంబై ఫీల్డర్లు దీపక్ చాహర్, రాబిన్ మింజ్ వదిలేశారు. పావెల్ ఇచ్చిన టాప్-ఎడ్జ్ క్యాచ్‌ను అందుకోవడానికి వీరిద్దరిలో ఎవరూ చొరవ చూపకపోవడంతో, బంతి వారిద్దరి మధ్యలో బౌండరీ లైన్ దగ్గర పడింది. అప్పటికి పావెల్ కేవలం 14 పరుగుల (8 బంతుల్లో) వద్ద మాత్రమే ఉన్నాడు.



# ఇండియాకు తిరిగి రానున్న ఫిల్ సాల్ట్ ప్లే ఆఫ్స్ కు ముందు ఇది ఆర్సీబీ జట్టులోకి

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఓపెనింగ్ బ్యాటర్ ఫిల్ సాల్ట్ గాయం నుండి కోలుకుని మళ్లీ ఇండియాకు వస్తున్నాడు. ఏప్రిల్ 18న ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో బౌండరీ ఆపే ప్రాసెస్‌లో అతని ఎడమచేతి వేలికి తీవ్ర గాయమైంది. దాంతో అతడు లీగ్ మధ్యలోనే హోమ్ కంట్రీకి తిరిగి వెళ్లాడు. డిఫెండింగ్ ఛాంపియన్ ఆర్‌సీబీ ఆల్రెడీ ప్లేఆఫ్స్ బెర్త్ కన్ఫర్మ్ చేసుకుంది. నెట్ రన్ రేట్ పరంగా పెద్ద మార్పులు ఏమీ జరగకపోతే వచ్చే మంగళవారం ధరమ్‌శాలలో జరిగే క్వాలిఫైయర్ 1 మ్యాచ్ ఆడటానికి బెంగళూరు టీమ్ రెడీగా ఉంది. ఫ్రైడే రోజు హైదరాబాద్‌లో సన్‌రైజర్స్‌తో జరిగే లాస్ట్ లీగ్ మ్యాచ్‌కు సాల్ట్ అందుబాటులో ఉంటాడా లేదా అనేది ఇంకా క్లారిటీ లేదు. ఇప్పటివరకు ఆడిన ఆరు మ్యాచుల్లో అతడు రెండు హాఫ్ సెంచరీలు, ఒక 46 రన్స్ స్కోర్ చేసి మంచి ఫామ్‌లో ఉన్నాడు. ప్రస్తుతం ఆర్‌సీబీ 13 మ్యాచుల్లో 9 విజయాలతో 18 పాయింట్లు సాధించి టేబుల్ టాప్‌లో కొనసాగుతోంది.లాస్ట్ మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్‌పై బెంగళూరు 23 రన్స్ డిఫరెన్స్‌తో సూపర్ విక్టరీ కొట్టింది. ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ఆర్‌సీబీ నిర్ణీత ఓవర్లలో 222/4 భారీ స్కోర్ సాధించింది. విరాట్ కోహ్లీ 58 రన్స్ చేసి ఐపీఎల్ హిస్టరీలో 9వ సారి ఒకే సీజన్ లో 500 ప్లస్ రన్స్ మార్క్‌ను క్రాస్ చేసి రికార్డ్ క్రియేట్ చేశాడు. వెంకటేష్ అయ్యర్ కేవలం 40 బాల్స్‌లోనే 73 రన్స్‌తో నాటౌట్‌గా నిలిచి ఇన్నింగ్స్‌ను నడిపించాడు. దేవదత్ పడిక్కల్ 45 రన్స్, టిమ్ డేవిడ్ 28 రన్స్ చేసి స్కోర్ బోర్డును పరిగెత్తించారు. పంజాబ్ బౌలర్లను ఆర్‌సీబీ బ్యాటర్లు దారుణంగా ఉతికేస్తూ పరుగుల వరద పారించారు.223 రన్స్ భారీ టార్గెట్‌తో బరిలోకి దిగిన పంజాబ్ కింగ్స్ స్టార్టింగ్‌లోనే దెబ్బతింది. భువనేశ్వర్ కుమార్ ఒకే ఓవర్లో ప్రియాంశ్ ఆర్య, ప్రభుసిమ్రన్ సింగ్‌లను అవుట్ చేశాడు. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ కూడా త్వరగానే పెవిలియన్ చేరాడు. ఆ తర్వాత మార్కస్ స్టోయినిస్, శశాంక్ సింగ్, సూర్యాంశ్ షెడ్గే అగ్రెసివ్ బ్యాటింగ్‌తో ఫైట్ బ్యాక్ చేసినా బెంగళూరు బౌలర్లు డెత్ ఓవర్లలో మ్యాచ్‌ను లాగేసుకున్నారు.

# జాన్వీతో కలిసి సరదాగా ప్యాట్ కమిన్స్

క్రికెట్, సినిమా.. ఈ రెండు రంగాలకు ఇండియాలో ఉండే క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. తాజాగా ఈ రెండు రంగాలకు చెందిన ఇద్దరు స్టార్స్ ఒకే వేదికపై సందడి చేశారు. సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్, బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హైదరాబాద్‌లో జరిగిన ఓ ఫ్యాన్ ఈవెంట్‌లో కలుసుకున్నారు. ఎప్పుడూ మైదానంలో తన ఫాస్ట్ బౌలింగ్‌తో బ్యాటర్లను భయపెట్టే కమిన్స్.. ఇక్కడ మాత్రం తన సీరియస్‌నెస్‌ను పక్కనపెట్టి జాన్వీతో కలిసి సరదాగా క్రికెట్ ఆడుతూ ఫ్యాన్స్‌ను ఫుల్ ఎంటర్‌టైన్ చేశాడు. హైదరాబాద్‌లో ఈవెంట్‌లో ఓ ఆసక్తికర ఘట్టం చోటు చేసుకుంది. ఫ్యాన్స్‌తో ఇంటరాక్ట్ అయ్యేందుకు స్టేజ్‌పై ఏర్పాటు చేసిన చిన్న క్రికెట్ సెటప్‌లో ‘పెద్ది’ మూవీ స్టార్ జాన్వీ కపూర్ బ్యాట్ పట్టుకోగా, కమిన్స్ బౌలింగ్ చేశాడు. ఆస్ట్రేలియా స్పీడ్‌స్టర్ సరదాగా వేసిన బంతిని జాన్వీ కాస్త ముందుకు వచ్చి బలంగా షాట్ ఆడింది. అయితే ఎవరూ ఊహించని విధంగా ఆ బంతి నేరుగా వెళ్లి అక్కడే ఉన్న ప్రేక్షకుల్లోకి దూసుకెళ్లింది. సరిగ్గా అదే సమయంలో స్టేజ్ కింద ఓ అభిమాని తన మొబైల్‌లో ఈ ఫన్నీ దృశ్యాలను రికార్డ్ చేస్తున్నాడు. జాన్వీ కొట్టిన బంతి నేరుగా వెళ్లి ఆ ఫ్యాన్ ఫోన్‌కి తగలడంతో ఒక్కసారిగా అంతా షాక్ అయ్యారు. ఈ అనుకోని సంఘటనతో స్టేజ్ మీద ఉన్న జాన్వీ కూడా కంగుతింది. ఆ తర్వాత క్షణాల్లోనే అక్కడి వాతావరణం అంతా నవ్వులు, కేకలతో నిండిపోయింది. ఈ యాక్సిడెంటల్ షాట్, ఆ వెంటనే జాన్వీ ఇచ్చిన రియాక్షన్‌కు సంబంధించిన వీడియోలు ఇప్పుడు సోషల్ మీడియాలో సెన్సేషన్‌గా మారాయి.ఈ క్యూట్ అండ్ షాకింగ్ ఇన్సిడెంట్ తర్వాత జాన్వీ కపూర్ తన ఇన్‌స్టాగ్రామ్ వేదికగా స్పందించింది. బంతి తగిలిన అభిమానికి క్షమాపణలు చెబుతూ ఓ పోస్ట్ పెట్టింది. “నేను కొట్టిన బంతి ఎవరి కంటికైతే తగిలిందో వాళ్ళకి సారీ.. క్రికెట్ ఆడేటప్పుడు నా బ్యాలెన్స్ ఇంకా పూర్తిగా సెట్ కాలేదు, కానీ ఎప్పటికీ నేను చఅవవఘ్ఝశ్రీఖఅవవ బేబీనే” అంటూ సరదాగా రాసుకొచ్చింది.





# అకీబ్ నబీకి దక్కని చోటు!

ప్రతిష్టాత్మక దేశవాళీ క్రికెట్ టోర్నీ రంజీ ట్రోఫీ కంటే ఐపీఎలే ఎక్కువ అనే విషయం మరోసారి స్పష్టమైంది. అఫ్గానిస్థాన్‌తో సొంతగడ్డపై జరిగే ఏకైక టెస్ట్‌కు సెలెక్టర్లు భారత జట్టును ఇటీవల ప్రకటించిన సంగతి తెలిసిదే. అయితే ఈ జట్టులో జమ్మూకశ్మీర్ పేస్ సంచలనం అకీబ్ నబీకి చోటు దక్కకపోవడం విస్మయానికి గురి చేసింది.రంజీ ట్రోఫీలో అతను 60 వికెట్లతో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలవడంతో పాటు తన జమ్మూ కశ్మీర్ జట్టు విజేతగా నిలవడంలో కీలక పాత్ర పోషించాడు. ఈ అద్భుతమైన ప్రదర్శన అతనికి కాస్ట్‌లీ ఐపీఎల్ కాంట్రాక్ట్‌ను తెచ్చిపెట్టింది. కానీ భారత టెస్ట్ టీమ్‌లో చోటు సంపాదించడానికి మాత్రం ఇది సరిపోదని తేలింది. దేశవాళీ క్రికెట్‌లో అత్యుత్తమ రెడ్-బాల్ బౌలర్‌గా నిరూపించుకున్నా.. దిగ్గజ జట్లను ఓడించి తమ రాష్ట్రానికి రంజీ ట్రోఫీని అందించినా.. కీలక మ్యాచ్‌ల్లో అత్యధిక వికెట్లు పడగొట్టినా.. భారత టెస్ట్ జట్టులో మాత్రం అతనికి చోటు దక్కలేదు. ఐపీఎల్‌లో ఆశించిన స్థాయిలో రాణించకపోవడం.. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ మద్దతు లేదన్న కారణాలతో అకీబ్ నబీని పక్కనపెట్టినట్లు అర్థమవుతోంది.భారత గడ్డపై ఆడేటప్పుడు పేసర్ల అవసరం అంతగా ఉండదని, అందుకే నబీని ఎంపిక చేయలేదని భారత చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ వివరణ ఇచ్చాడు. విదేశీ పర్యటనకు వెళ్లినప్పుడు అతనికి కచ్చితంగా అవకాశం ఉంటుందని తెలిపాడు. కానీ పంజాబ్ పేసర్ గుర్నూర్ బ్రార్ ఎంపిక చేసి, నబీని పక్కన పెట్టడం తీవ్ర విమర్శలకు దారితీసింది.రంజీ ట్రోఫీలో గర్నూర్ బ్రార్ ఏడు మ్యాచ్‌ల్లో 21.26 సగటుతో 23 వికెట్లు పడగొట్టాడు. నబీ ప్రదర్శనతో పోలిస్తే ఇది చాలా తక్కువ. కానీ ఆస్ట్రేలియా పర్యటనలో భారత్-ఏ తరఫున గర్నూర్ బ్రార్.. పింక్‌బాల్ టెస్ట్‌లో 8 వికెట్లు పడగొట్టాడు. ముఖ్యంగా బౌన్స్‌కు అనుకూలించే పిచ్‌లపై అతను చెలరేగాడు.ఒత్తిడిలోనూ నిలకడగా రాణించే సామర్థ్యం ఉండటంతో పాటు సౌతాఫ్రికా వేదికగా జరిగే వన్డే ప్రపంచకప్‌కు సిద్ధం చేయాలనే ఉద్దేశంతో గర్నూర్ బ్రార్‌ను ఎంపిక చేసినట్లు చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ వివరణ ఇచ్చాడు.

# రఘువంశీపై వరుణ్ చక్రవర్తి తీవ్ర ఆగ్రహం

ఐపీఎల్ 2026లో భాగంగా ముంబై ఇండియన్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ తీవ్ర ఉత్కంఠతో పాటు స్టేడియంలో హైవోల్టేజ్ డ్రామాకు వేదికైంది. ముంబై ఇన్నింగ్స్ సమయంలో కేకేఆర్ ప్లేయర్ల మధ్య జరిగిన ఓ పొరపాటు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ఫామ్‌లో ఉన్న ముంబై బ్యాటర్ తిలక్ వర్మ ఇచ్చిన ఓ సులువైన క్యాచ్‌ను కేకేఆర్ ఫీల్డర్లు నేలపాలు చేశారు. మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి ఆ క్యాచ్‌ను రెండు చేతులతో సురక్షితంగా అందుకునే సమయానికి వికెట్ కీపర్ అంగ్క్రిష్ రఘువంశీ చేసిన అత్యుత్సాహం వల్ల ఆ క్యాచ్ చేజారింది.ఫీల్డింగ్ సమయంలో వరుణ్ చక్రవర్తి క్యాచ్ కోసం ముందే కాల్ ఇచ్చినప్పటికీ.. అంగ్క్రిష్ రఘువంశీ బంతిని క్యాచ్ పట్టుకోవడానికి వరుణ్ వైపు దూకాడు. ఈ క్రమంలో ఇద్దరు గట్టిగా ఢీకొనడంతో వరుణ్ చక్రవర్తి చేతుల్లో పడిన బంతి కాస్తా కిందపడిపోయిది. తాను పట్టుకున్న క్యాచ్ ను కీపర్ నిర్లక్ష్యం వల్ల చేజార్చుకోవాల్సి రావడంతో వరుణ్ చక్రవర్తి స్టేడియంలోనే రఘువంశీపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఈ ఊహించని ఘర్షణ, డ్రామాను చూసి స్టేడియంలోని అభిమానులతో పాటు టీవీ ప్రేక్షకులు సైతం షాక్‌కు గురయ్యారు.అయితే ఈ క్యాచ్ డ్రాప్ వల్ల కేకేఆర్ జట్టుకు పెద్దగా నష్టం జరగలేదు.






# చిరుకు కూతురుగా అనస్వర

చిత్రపరిశ్రమలో ఎప్పుడు ఎవరిని అదృష్టం వరిస్తుందో చెప్పడం చాలా కష్టం. కొంతమందికివరుస విజయాలు అందుకున్నా కొన్నిసార్లు ఛాన్స్ లు రావు. మరికొంతమందికి ఒక్క సినిమా చేసినా మెగా ఛాన్స్ వచ్చేస్తోంది. తాజాగా మలయాళ బ్యూటీ అనస్వర రాజన్ రెండో కేటగిరిలో ఉందని చెప్పొచ్చు. చిన్న చిన్న పాత్రలు చేస్తూ కెరీర్ ను ప్రారంభించిన ఈ బ్యూటీ ప్రస్తుతం స్టార్ హీరోయిన్ గా కొనసాగుతోంది.ఛాంపియన్ సినిమాతో అనస్వర తెలుగు ఇండస్ట్రీకి పరిచయమైంది. రోషన్ హీరోగా ప్రదీప్ అద్వైతం దర్శకత్వం వహించిన ఈ సినిమా గతేడాది రిలీజ్ అయ్యి మిక్స్ టాక్ ను అందుకుంది. సినిమా ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోయినా అనస్వర న్యాచురల్ యాక్టింగ్ కి తెలుగు ప్రేక్షకులు ఫిదా అయ్యారు. అమ్మడికి టాలీవుడ్ లో మంచి భవిష్యత్ ఉంటుందని జోస్యం కూడా చెప్పారు. ఇప్పుడు ఆ జోస్యం నిజమైంది. ఈ చిన్నది తన రెండో సినిమానే మెగాస్టార్ చిరంజీవితో చేస్తోంది. మెగాస్టార్ చిరంజీవి- బాబీ కొల్లి కాంబోలో వస్తోన్న చిత్రం మెగా 158. కెవిఎన్ ప్రొడక్షన్స్ నిర్మిస్తోన్న ఈ చిత్రం తాజాగా పూజా కార్యక్రమాలను పూర్తిచేసుకుంది. ఈ ప్రారంభోత్సవంలో పవన్ కళ్యాణ్ ముఖ్యఅతిథిగా పాల్గొనడం విశేషం. చిరంజీవిపై చిత్రీకరించిన ప్రారంభ సన్నివేశానికి పవన్ కళ్యాణ్ క్లాప్ కొట్టారు. ఇక ఈ చిత్రంలో అనస్వర ఒక కీలక పాత్రలో నటించబోతోంది. చిరుకు కూతురిగా ఆమె నటిస్తోందని తెలుస్తోంది. మెగాస్టార్ సినిమాలో ఒక చిన్న పాత్ర చేసినా అది ఈ తరం నటీనటులకు అచీవ్ మెంట్ అని చెప్పొచ్చు. ఎన్నోఏళ్లుగా ఇండస్ట్రీలో ఉన్న హీరోయిన్లకు రాని మెగా ఛాన్స్ రెండో సినిమాకే ఈ మలయాళ బ్యూటీకి దక్కడం నిజంగా ఆమె అదృష్టమని నెటిజన్స్ అంటున్నారు. ఏది ఏమైనా అనస్వర నక్కతోక తొక్కింది అని ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు.

# డ్రాగన్‌కు 64 మిలియన్ల వ్యూస్

పొరపాటున కూడా నా కలలోకి రావొద్దు' అంటూ రికార్డును తన ఖాతాలో వేసుకున్నారు అగ్ర కథానాయకుడు ఎన్టీఆర్. ఆయన ప్రధాన పాత్రలో ప్రశాంత్ నీల్ తెరకెక్కిస్తున్న చిత్రం 'డ్రాగన్' తారక్ పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమా నుంచి మొదటి అప్‌డేట్‌గా గ్లింప్స్‌ను విడుదల చేశారు. 4 నిమిషాలు ఉన్న ఈ వీడియో సోషల్ మీడియాను షేక్ చేసింది. ఇప్పుడు రికార్డును కూడా నమోదు చేసింది. 24 గంటల్లో 'డ్రాగన్' గ్లింప్స్ 64 మిలియన్లకు పైగా వ్యూస్‌ను సొంతం చేసుకున్నట్లు టీమ్ తెలిపింది. ఇప్పటివరకూ ఇండియాలో ఏ సినిమా గ్లింప్స్‌నకు ఇన్ని వ్యూస్ రాలేదని వెల్లడించింది. ఇది ఆల్‌టైం రికార్డు అంటూ పోస్టర్ విడుదల చేసింది. ఇది కేవలం ఆరంభం మాత్రమేనని భవిష్యత్తులో మరిన్ని రికార్డులు రావడం ఖాయమంటూ ఫ్యాన్స్ భావిస్తున్నారు. తాజాగా విడుదల చేసిన గ్లింప్స్‌లో ఎన్టీఆర్ 'డ్రాగన్'గా రక్తపాతం సృష్టించే శక్తిమంతమైన పాత్రలో కనిపించారు. విజువల్స్ ప్రత్యేకమైన కథా ప్రపంచాన్ని ఆవిష్కరించాయి. 'కె.జి.ఎఫ్' చిత్రాలతో పాన్ ఇండియా స్థాయిలో ప్రేక్షకుల్ని అలరించిన దర్శకుడు ప్రశాంత్‌నీల్ 'సలార్' తర్వాత తెరకెక్కిస్తున్న సినిమా ఇది. ప్రేక్షకుల్లో భారీ అంచనాలున్న ఈ చిత్రం వచ్చే ఏడాది జూన్ 11న ప్రేక్షకుల ముందుకురానుంది.




# మెగాస్టార్ చిరంజీవి హీరోగా 158వ చిత్రం క్లాప్ కొట్టిన తమ్ముడు పవన్ కళ్యాణ్

మెగాస్టార్ చిరంజీవి హీరోగా 158వ చిత్రం గురువారం మొదలైంది. కె.ఎస్.రవీంద్ర (బాబీ కొల్లి) దర్శకత్వంలో కె.వి.ఎన్ ప్రొడక్షన్స్ పతాకంపై కె. నారాయణ నిర్మిస్తున్నారు. అన్నపూర్ణ స్టూడియోలో పూజా కార్యక్రమాలతో ఈ చిత్రం ప్రారంభమైంది. ముహూర్తపు సన్నివేశానికి ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ క్లాప్ కొట్టారు. చిరంజీవి కుమార్తె సుస్మిత కెమెరా స్విచ్ఛాన్ చేశారు. దర్శకుడు వి.వి.వినాయక్ గౌరవ దర్శకత్వం వహించారు. అయితే ఈ సినిమా ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆసక్తికర విషయాలు చోటు చేసుకున్నాయి. అన్నపూర్ణ స్టూడియోకు చిరంజీవి, తన సోదరుడు పవన్‌కల్యాణ్ ఒకే కారులో వచ్చారు. తదుపరి నాగబాబు జాయిన్ అయ్యారు. ముగ్గురు కలిసి ఒకే సోఫాలో కూర్చుని చక్కగా ముచ్చటించుకున్నారు. చిరంజీవి పక్కన ఉన్నంత సేపు పవన్ ఎంతో వినయంగా ఉన్నారు. ఈ దృశ్యాన్ని చూసి అభిమానులు సంబరపడిపోయారు. చాలాకాలం తర్వాత ముగ్గురు సోదరులను ఒకే వేదికపై చూడటం కనుల విందుగా ఉందంటూ కామెంట్స్ చేస్తున్నారు. అలాగే చిరంజీవి, పవన్ కల్యాణ్, రామ్‌చరణ్ ఫొటోలను చిత్రించిన పట్టు శాలువాతో చిరంజీవిని సన్మానించింది చిత్ర బృందం. మరో ఆసక్తికర విషయం ఏంటంటే.. పవన్‌కల్యాణ్‌కి భక్తుడైన బండ్ల గణేశ్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. బండ్లను చూడగానే పవన్ దగ్గరకు తీసుకుని భుజంపై చేయి వేసి మాట్లాడుతూ లోపలికి తీసుకెళ్లారు. ఆ కాసేపు బండ్ల మొహం హై వోల్టేజ్ బల్బ్‌లా వెలిగిపోయింది. ఎప్పటిలాగే వినయంగా చేతులు కట్టుకుని మాట్లాడారు బండ్ల గణేశ్. చిరంజీవి సైతం బండ్లను హత్తుకున్నారు. అభిమానులు మాత్రం 'బండ్లన్నకు ఇవాళ పండగే.. ఆయన అభిమానించే హీరోలతో సరదాగా కాసేపు ముచ్చటించారు. ఈ రోజు ఆయనకు నిద్ర పట్టదేమో' అంటూ కామెంట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి అనశ్వర రాజన్ కూడా హాజరయ్యారు. ఈ చిత్రంలో ఆమె చిరుకు కుమార్తెగా కనిపించనున్నట్లు టాక్ నడుస్తోంది.






# ఉప్పెనను మించిన ట్విస్ట్ ఉంటుంది

రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో రానున్న చిత్రం 'పెద్ది'. జూన్ 4న ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రచారంలో భాగంగా బుచ్చిబాబు, రామ్ చరణ్ కార్ డ్రైవ్ చేస్తూ ఇంటర్వ్యూ నిర్వహించారు. 'మీకు ఇష్టమైన ఎపిసోడ్ ఏది?' అని దర్శకుడు అడగ్గా.. 'దిల్లీ ఎపిసోడ్ చాలా బాగుంటుంది. సినిమాలో నాకు ఇష్టమైన పార్ట్ అది. 'పెద్ది' మొత్తంలో ఎక్కువ మలుపులు ఉండేది ఆ ఎపిసోడ్‌లోనే కదా.. ఉప్పెనలో ట్విస్ట్ కంటే 100రెట్లు ఎక్కువ ఉంటుంది ఆ ఎపిసోడ్ అని చెప్పారు.




# బాబీ డియోల్ బందర్ మూవీ

## బాలీవుడ్ స్టార్ నటుడు బాబీ డియోల్ ప్రధాన పాత్రలో

నటిస్తున్న యాక్షన్ క్రైమ్ థ్రిల్లర్ బందర్ . 'యానిమల్' సినిమాతో గ్లోబల్ స్థాయిలో తన పవర్‌ఫుల్ నటనతో ఆకట్టుకున్న బాబీ డియోల్, మరోసారి అంతకు మించిన ఇంటెన్స్ రోల్‌లో ఈ చిత్రం ద్వారా ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. తాజాగా ఈ సినిమా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. ట్రైలర్ చూస్తుంటే.. బాబీ డియోల్ ఈ సినిమాలో ఓ రాక్ స్టార్‌గా, విలాసవంతమైన జీవితాన్ని గడిపే 'ప్లేబాయ్' పాత్రలో కనిపిస్తున్నాడని తెలుస్తుంది. అయితే,అంతా సాఫీగా సాగిపోతున్న సమయంలో అతను అనుకోకుండా జైలు పాలు కావాల్సి వస్తుంది. అసలు బాబీ జైలుకు ఎందుకు వెళ్ళాడు? అతనిపై కేసు పెట్టిన ఆ యువతి ఎవరు? అనే ఆసక్తికర అంశాలు తెలియాలంటే సినిమా చూడాల్సిందే. ఇక ఈ చిత్రంలో బాబీ డియోల్‌తో పాటు సన్యా మల్హోత్రా, సబా ఆజాద్ మరియు సప్నా పబ్బి కీలక పాత్రల్లో మెరుస్తున్నారు. ఈ సినిమాకు అనురాగ్ కశ్యప్ దర్శకత్వం వహిస్తుండగా.. నిఖిల్ ద్వివేది మరియు అనురాగ్ కశ్యప్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. అన్ని హంగులతో, హై వోల్టేజ్ డ్రామాతో రూపొందుతున్న ఈ చిత్రం 2026, జూన్ 5న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో సందడి చేయనుంది. బాబీ డియోల్ కొత్త మేకోవర్ చూస్తుంటే ఈ సినిమా ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని పంచడం ఖాయంగా కనిపిస్తోంది.

PRINTED AND PUBLISHED by VASISTA PRINTERS 18-97, 306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, SAROORNAGAR, RANGAREDDY, TELANGANA - 500060, RNI No :TGTEL/25/A4284 EDITOR KOMMU SRINIVAS, Contact - 9666023180 & 8096660656